RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 18 జనవరి 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:192

# పాలమూరు అభివృద్ధి కోసం అందరం కలిసిమెలిసి పనిచేద్దాం

ఐఐఐటీ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి స్పీచ్ పాయింట్స్..

బూర్గుల రామకృష్ణా రావు తరవాత మహబూబ్ నగర్ జిల్లాకు 75 ఏళ్లకు ముఖ్యమంత్రి అవకాశం వచ్చింది ..

అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాకు విద్యా,ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు ఏర్పాటు చేసుకుంటున్నాం..

విద్యా మన సమస్యలకు పరిష్కారం చూపుతుంది..

భాషను మెరుగు పరుచు కోవాలి..

జీవితం లో పై కి రావాలంటే పట్టుదల తో కష్టపడి పనిచేయాలి..

అచ్చంపేట నియోజక వర్గం మారుమూల పల్లె నుంచి వచ్చిన నేను 17 ఏళ్ల లో ముఖ్యమంత్రి అయ్యాను..

మంత్రి కాకపోయినాఅందరి సహకారం తో సీఎం అయ్యాను

ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన తో నే రాష్ట్రాని ముందుకు తీసుకు వెళ్ళుతున్నా..

గతం లో భూమి లేని నిరుపేదలకు ఆదివాసి గిరిజన దళితులకు భూములు పంచారు

ఇప్పుడు పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి కూడా భూమి లేదు

విద్యా ఒక్కటే మార్గం మనకు..

విద్యలో రాణినించాలి..

విద్యకే మా మొదటి ప్రాధాన్యత ..

200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం

చదువు వల్ల నే అవకాశాలు వస్తాయి

భవిష్యత్ కూడా చదువు మీద ఆధారపడి ఉంటుంది ..

మహబూబ్ నగర్ జిల్లా కు అన్ని విద్యా సంస్థలు తీసుకు వస్తున్నాం ..

నిబద్ధత లేని చదువు జీవితానికి ఉపయోగం ఉండదు

చదువే సమాజం లో గౌరవం తీసుకువస్తుంది

సివిల్స్ కు హాజరయే వారికి కూడా ఆర్థిక సహాయం చేస్తున్నాం..

ఏడాది లో ఐఐఐటీ భవనం సిద్ధం చేస్తాం

తల్లి తండ్రులను అందరూ గౌరవించుకోవాలి.

**మహబూబ్ నగర్ ప్రజాబలం ప్రతినిధి:**ఒకప్పుడు తట్టపని, మట్టి పని, పార పని కోసం వలసలు వెళ్లిన పాలమూరును తెలంగాణలోనే అత్యంత అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి తెలంగాణ పర్యటనకు వచ్చే వారు తప్పనిసరిగా పాలమూరు జిల్లాను సందర్శించేలా అభివృద్ధి చేయాలన్నది తన కల అని చెప్పారు.

'ప్రజాపాలన -- ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో వెయ్యి కోట్ల రూపాయలకు పైగా పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఒకప్పుడు రాష్ట్ర పర్యటనకు వచ్చిన వారు గ్రాంట్ల కోసం పాలమూరులోని పేదరికాన్ని చూపించిన సందర్భాలు అత్యంత బాధాకరమని, పదేండ్లు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల సమస్యలను పరిష్కరించి ముందుకు సాగుతున్నామని అన్నారు.

"పాలమూరు అభివృద్ధి కోసం అందరం కలిసిమెలిసి పనిచేద్దాం. పాలమూరును అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. సంక్రాంతి పండుగ సందర్భంగా పాలమూరులో వెలుగులు నింపాలని, దేశానికి పేరు తేవాలని ఆకాంక్షిస్తూ ట్రిపుల్ ఐటీతో పాటు వందలాది కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించాం.

**ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు రావాలంటే కేంద్రంలో ప్రధానమంత్రి ని కలవాల్సిందే.**

**రేవంత్ రెడ్డి**



పాలమూరు జిల్లా వెనుకబాటుకు ప్రధాన కారణాలు సాగునీటి సౌకర్యాలు కల్పించకపోవడం, విద్యావకాశాలు లేకపోవడమే. చదువులకు అవసరమైన నిధులు అందించే బాధ్యత తనదే.

ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు రావాలంటే కేంద్రంలో ప్రధానమంత్రి ని కలవాల్సిందే. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే సర్పంచులు ఎంత కీలకమో, దేశంలో అభివృద్ధి జరగాలంటే ప్రధానమంత్రి అంతే కీలకం. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడబోం.

తెలంగాణకు ఐఐఎం (IIM) సాధించుకుని దాన్ని మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేయాలని కోరుతున్నారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కలిసి జిల్లాలోనే స్థాపించుకుందాం.

విద్య, నీటిపారుదల రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. పాలమూరు - రంగారెడ్డి, ఎస్సెల్‌బీసీ, జూరాల ప్రాజెక్టులలో పెండింగ్ పనులు, ఆర్డీఎస్ పనులను పూర్తి చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రాజెక్టులకు సంబంధించి ఎక్కడెక్కడ ఆర్ అండ్ ఆర్ పెండింగ్‌లో ఉందో అక్కడ ముందుగా సమస్యలను పరిష్కరిస్తాం.

నిరక్షరాస్యత, పేదరికం తనకు శత్రువులు. మహిళలకు అన్యాయం చేసే వారు, విద్యార్థులకు నష్టం కలిగించే వారు తన శత్రువులు. చదువుకు అడ్డు తగిలే వారిని సహించబోం. పేదరిక నిర్మూలన తన ప్రధాన బాధ్యత. పేదరికాన్ని తెలంగాణ సరిహద్దుల వరకూ తరిమివేయడమే తన లక్ష్యం. అందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాలి. రాజకీయాలకు అతీతంగా పాలమూరును అభివృద్ధి చేసుకుందాం.

ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులు తప్ప గత పదేండ్లలో ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా మంజూరు కాలేదు. బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, జూరాల, పాలమూరు - రంగారెడ్డి, కల్వకుర్తి వంటి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు.









తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్ధండాపూర్ భూసేకరణకు నిధులు ఇచ్చాం. సంగంబండ కోసం 10 కోట్ల రూపాయలు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం భూసేకరణ కోసం 75 కోట్ల రూపాయలు విడుదల చేశాం.

మక్తల్ --నారాయణపేట -- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి 1500 కోట్ల రూపాయల మంజూరు చేశాం. ఈ ప్రాజెక్టు కింద 96 శాతం భూమి కోల్పోయే రైతులను ఒప్పించి, మెప్పించి, నష్టపరిహారం నూటికి నూరు శాతం చెల్లించి ప్రజల ఆమోదం తీసుకున్నాం.." అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా , జూపల్లి కృష్ణారావు , వాకిటి శ్రీహరి , మహమ్మద్ అజారుద్దీన్ , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి , ఎంపీలు మల్లు రవి , డీకే అరుణ , ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రజాప్రభుత్వం గొప్ప క్రీడా పాలసీని రూపొందించింది

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** క్రీడా స్ఫూర్తిని, క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహించిన కాకా వెంకటస్వామి మెమోరియల్ ౨20 క్రికెట్ టోర్నమెంట్ ద్వారా యువ క్రికెటర్లకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించిన నిర్వాహకులకు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారుకాకా సేవలను స్మరించుకుంటూ, తండ్రి ఆశయాల కనుగుణంగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేలా కాకా కుమారులు చేస్తున్న ఇంత గొప్ప కార్యక్రమం ఎంతో అభినందనీయమని మంత్రిగారు కొనియాడారువిశాఖ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి మెమోరియల్ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్స్ ౨20 లీగ్ లో విజేతలుగా నిలిచిన జట్లకు శనివారం హైదరాబాదులోని జింఖానా మైదానంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి , పొన్నం ప్రభాకర్ ,ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎంపీ గడ్డం వంశీకృష్ణ , ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బహుమతులు అందించారు.రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 22వ తేదీ నుంచి 29 జట్లతో దాదాపు అన్ని జిల్లాలను కవర్ చేస్తూ క్రికెట్ నందు మట్టిలో మాణిక్యాల్లాంటి వారిని వెలికి తీసేందుకు కాకా స్వామి మెమోరియల్ టి20 క్రికెట్ పోటీల నిర్వహణ ఎంతో గొప్పగా జరిగిందన్నారు. క్రికెట్ అంటే అర్బన్ కాదు రూరల్ ల్లో కూడా ప్రతిభ కలిగిన ఆటగాళ్లు ఉన్నారని గుర్తించి వారిని ప్రోత్సహించడం కోసం ఈ పోటీలు నిర్వహించడం చాలా సంతోషమన్నారు. క్రీడల ప్రోత్సాహానికి గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.. రాష్ట్ర చరిత్రలోనే గతంలో ఎప్పుడు లేని విధంగా ఒక గొప్ప క్రీడా పాలసీని రూపొందించుకోవడం జరిగిందన్నారు.అన్ని రకాల క్రీడలకు సరైన ప్రోత్సాహం అందించి దేశంలోని రాష్ట్రాలతోనే కాదు ప్రపంచంలోని దేశాలతో కూడా పోటీపడేలా క్రీడాకారులను తయారు చేయడంలో గొప్ప సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని మంత్రిగారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోటీలో విజేతలుగా నిలిచిన విన్నర్స్ రన్నర్స్ కి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## పాలేరు నియోజకవర్గానికి మహర్దశ

## పొంగులేటీ శ్రీనివాస్‌రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలేరు నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో ఏర్పట్లను పరిశీలించడం జరిగింది. నర్సింగ్ కళాశాల సమీపంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ ప్రాంగణాన్ని, మద్దుల పల్లిలో ఏర్పాటుచేసిన పబ్లిక్ మీటింగ్ సభాస్థలిని పరిశీలించిన పొంగులేటీ శ్రీనివాస్‌రెడ్డి జనవరి 18వ తేదీన (ఆదివారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ.362 కోట్లతో పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

రూ.162.54 కోట్లతో మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

రూ. 108.60 కోట్లతో మద్దులపల్లిలో జేఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపన

రూ. 45.50 కోట్లతో.. కూసుమంచిలో నిర్మించే 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం

రూ. 19 కోట్లతో నిర్మించిన మద్దులపల్లి సమీకృత మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం.

రెండేండ్ల ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో బలమైన సంకల్పంతో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో వేగంగా ప్రగతి పథంలో దూసుకుపోతుంది. పాలేరును అభివృద్ధి బాటలో నడిపించే ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయగలని కోరుతున్నాను.

ప్రజాబలం

18 జనవరి 2026 ఆదివారం

# ముందుకు సాగని వాణిజ్య చర్చలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా మాట్లాడకపోవడం వల్లనే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరలేదంటూ ఆ దేశ వాణిజ్య శాఖ మంత్రి హ్వావార్డ్ లుట్నిక్ పేర్కొనడం ఆసక్తి కలిగించింది. . రెండు దేశాలు సిద్ధమైన వెంటనే ఒప్పందాన్ని ప్రకటిస్తామని చెప్పారు. చర్చలకు గడువు అనేది చెప్పలేమని స్పష్టం చేశారు. ఇరు దేశాల చర్చా బృందాలు పెండింగ్‌లో ఉన్న దాదాపు అన్ని అంశాలపై వర్చువల్‌గా చర్చలు కొనసాగిస్తున్నాయని అగర్వాల్ చెప్పారు. ఒప్పందం చాలా దగ్గరలోనే ఉందని, అయితే ఇరు పక్షాలు సిద్ధమైనప్పుడే, సరైన సమయమని భావించినప్పుడే సరైన ప్రకటన వస్తుందని ఆయన మీడియాతో చెప్పారు.గతేడాది ఫిబ్రవరి 13 నుంచి ఇరుదేశాల మధ్య పలుమార్లు వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిగాయి. కొన్ని విషయాల్లో అంగీకారం కుదరకపోవడంతో ఒప్పందం సాధ్యపడలేదు.చివరిసారిగా డిసెంబర్ 11న భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ చర్చలు తుది దశకు వచ్చాయని, త్వరలోనే ఒప్పందం జరుగుతుందని కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ ఆనాడు ప్రకటించారు. అయితే ట్రంప్‌తో మోదీ ఫోన్‌లో మాట్లాడనందునే ట్రేడ్ డీల్ జరగడం లేదని లుట్నిక్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితం. ఇదే విషయాన్ని భారత విదేశాంగశాఖ కార్యదర్శి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.గతేడాది నుంచి వివిధ అంశాలకు సంబంధించి మోదీ, ట్రంప్ ఇప్పటివరకు 8 సార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారన్నారు. ట్రంప్ మాట్లాడిన ప్రతీసారి మోదీ తనకు మంచి మిత్రుడనీ, భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం చేసుకోబోతున్నట్లు చెప్పినట్లు తెలిపారు. బ్రిటన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిన వెంటనే, తదుపరి ఒప్పందం భారత్‌తోనే అని ట్రంప్ స్వయంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.అయితే వాణిజ్యం విషయంలో భారత్‌కు స్పష్టమైన విధానాలు ఉన్నాయని, ఏ దేశంతోనైనా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు తన సర్వాధికారాన్నీ, స్వతంత్రతను కాపాడుకునే విధంగానే సంప్రదింపులు జరుపుతుందని జైస్వాల్ స్పష్టం చేశారు. ఇక ప్రతీ ఏడాది అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాలు జరుగుతూనే ఉంటాయి. భారత్?అమెరికా మధ్య చర్చలు ఎప్పుడూ నిలిచిపోలేదని అగర్వాల్ అభిప్రాయపడ్డారు. ఇరు పక్షాలు నిరంతరం సంప్రదింపుల్లోనే ఉన్నాయని చెప్పారు. గత ఏడాది డిసెంబర్ చివరి వారంలో వాణిజ్య?పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్‌తో వర్చువల్ సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 10, 11 తేదీల్లో ఉప యూఎస్టీఆర్ రిక్ స్విట్జర్ నేతృత్వంలోని బృందం భారత్ పర్యటన తర్వాత ఈ సమావేశం జరిగింది. జనవరి 12న తన బాధ్యతల స్వీకరణ సందర్భంగా భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్, వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఇరు దేశాలు చురుకుగా పనిచేస్తున్నాయని చెప్పారు.భారత్, అమెరికా మధ్య సంబంధాలు ఉమ్మడి ప్రయోజనాలకే పరిమితం కావని, అత్యున్నత స్థాయిలో బలమైన అనుబంధం ఉందన్నారు.నిజమైన మిత్రులు విభేదించినా, చివరకు పరిష్కారం కనుగొంటారని గోర్ వ్యాఖ్యానించారు.ట్రంప్ ప్రభుత్వం విధించిన 50 శాతం వరకు ఉన్న భారీ సుంకాలు ద్వైపాక్షిక సంబంధాలపై ఒత్తిడి తెచ్చాయని అధికారులు పేర్కొన్నారు. అదనపు దిగుమతి సుంకాల అంశంతో పాటు, గత ఏడాది మేలో భారత్?పాకిస్తాన్ ఘర్షణ ముగిసిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, వాషింగ్టన్ కొత్త వలస విధానం వంటి అంశాలపై కూడా ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం సానుకూల వృద్ధి నమోదు చేస్తోందని చెప్పారు.ఈ ఏడాది మాత్రం ఒప్పందంపై సంతకాలు చేసే విషయంలో జాప్యానికి అమెరికా అనుసరిస్తున్న విధానాలే ప్రధాన కారణమని చెప్పొచ్చు.ముఖ్యంగా చమురు కొనుగోలు విషయంలో భారత్ మొదటి నుంచి ఒక స్పష్టమైన వైఖరిని అవలంబిస్తున్నది. ఎన్నో ఏళ్లుగా మనం రష్యా నుంచే చమురు కొనుగోలు చేస్తూ వస్తున్నాం. కానీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయవద్దంటూ ట్రంప్ పదేపదే ఆంక్షలతో భారత్‌ను బెదిరింపులకు గురి చేస్తున్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఇప్పటికే 50 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా వారితో వ్యాపారం ఆపకపోతే టారిఫ్‌ను 500 శాతానికి పెంచడానికి సిద్ధమవుతున్నట్లు ప్రత్యక్ష హెచ్చరికలకు దిగడం కూడా భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం జాప్యానికి కారణంగా నిలిచింది. ఇటీవలే వెనిజులాను తమ కబంధ హస్తాల్లోకి తీసుకున్న అమెరికా.. తమ నుంచి మాత్రమే చమురును కొనాలంటూ భారత్ సహా ఇతర దేశాలపై ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదు.పైగా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని రష్యా ఆపాలనే ఉద్దేశంతోనే ఆ దేశం నుంచి చము రు కొనుగోలు చేస్తున్న దేశాలపై భారీ సుంకాలు విధించేందుకు సిద్ధమవుతున్నట్లు ట్రంప్ తనను తాను సమర్థించుకున్నారు. అంతేకాదు కేవలం సుంకాల విషయంలోనే వారం వ్యవధిలో తాను సంతోషంగా లేనన్న విషయం మోదీకి తెలుసని ఒకసారి, మోదీ నా పట్ల సంతోషంగా లేరంటూ మరోసారి భారత్ పట్ల మాటలు మార్చడం ట్రంప్‌కే చెల్లింది. ఈ నేపథ్యంలో భారత్‌తో ట్రేడ్ డీల్ జరగకపోవడానికి కారణమేంటనే దానిపై అమెరికా ఆత్మవిమర్శ చేసుకోవాలి.

## జిల్లాలో మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు...

### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని అందోల్ జోగిపేట్ , గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, ఇస్నాపూర్ , జిన్నారం , కోహిర్, నారాయణఖేడ్, సదాశివపేట్, సంగారెడ్డి, జహీరాబాద్ మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు,కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు మాధురి,ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పాండు తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు,జిల్లాలోని సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు, అందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులు, గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులు,గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు,ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు,ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులకు,జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు, కోహిర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు, నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు, సదాశివ పేట మున్సిపల్ పరిధిలోని 26 వార్డులకు, జహీరాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 37,వార్డు స్థానాల కోసం ఎస్.సి, ఎస్సీ(మహిళా), ఎస్.టి, ఎస్టీ(మహిళా), బి.సి, బీసీ(మహిళా), అన్ రిజర్వుడు, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీల రిజర్వేషన్లను నిబంధనలను అనుసరిస్తూ ఖరారు చేశారు,సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి 1 వార్డు కేటాయించబడగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 3 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు ఖరారయ్యాయని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. అదేవిధంగా బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు జనరల్ కేటగిరీకి 8 , అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 11 వార్డులు రిజర్వ్ అయ్యాయని వివరించారు,జహీరాబాద్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డు కేటాయించబడిందని ఆమె వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 9, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 10 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు,సదాశివపేట మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 5 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు,ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు,నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు,ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు,జిన్నారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని,అన్ రిజర్వుడు కేటగిరీకి 4,అన్ రిజర్వుడు(మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు,కోహిర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3,అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు,గడ్డపోతారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా,ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు,ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు,గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా,ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒకటి,ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు,బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 5, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు,ఇంద్రేశం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా ఎస్సీ జనరల్ కేటగిరీకి మూడు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు,బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని,అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు,ప్రతి మున్సిపాలిటీలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,అన్‌రిజర్వుడ్ కేటగిరీలకు కేటాయించిన వార్డుల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు,మహిళలకు రిజర్వ్ చేసిన వార్డులను డ్రా విధానంలో ఎంపిక చేసి ప్రకటించినట్లు తెలిపారు,రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో జెడ్పి సీఈవో జానకి రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతీ పేదవాడికి 80 గజాల స్థలం ఇస్తా...

## సంగారెడ్డిలో జగ్గారెడ్డి ముఖా ముఖి






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి మున్సిపాలిటీ లో 2012-2013 లో ఇళ్ల పట్టా పొందిన వారితో పాటు ఇంటి స్థలం లేనివారితో సంగారెడ్డి గంజ్ మైదాన్ లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల ముఖా ముఖి సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కిరాయి ఇళ్లలో ఉండేవాళ్ల కష్టాలు నాకే ఎక్కువగా తెలుసు 22 సంవత్సరాలు కిరాయి ఇంటిలోనే ఉన్న అందుకే మీకు సొంత ఇంటి జాగ ఉండాలని ప్రయత్నం చేస్తున్న ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలోనే అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి సంగారెడ్డిలోని 5500 పేద ప్రజలకు 80 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇప్పించాను ఆ రోజు మీకు అలియాబాద్, తోగర్ పల్లిలో నేను ఇప్పించిన స్థలాలను బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో వేరే పనులకు తీసుకున్నారు,మీలో ఒక్కరైనా మీకు ఇచ్చిన స్థలాల గురించి పదేళ్లలో ఎందుకు ప్రశ్నించలేదు అందుకే మళ్ళీ మీకు 80 గజాల స్థలం ఇవ్వడానికి సంగారెడ్డి, కంది మండలాల్లో 200 ఎకరాల స్థల సేకరణ చేయడానికి కలెక్టర్ తో కూడా మాట్లాడాను ఈ జనవరి నెల నుండే ప్రాసెస్ స్టార్ట్ చేస్తున్న వచ్చే నవంబర్ వరకు ఒక కొలిక్కి తీసుకొస్తాను భూసేకరణ కాగానే మళ్ళీ మీతో మీటింగ్ పెడతా సర్టిఫికెట్లు లేనొల్లు సైతం మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకొండి వెయ్యి నోటు కోసం క్వార్టర్ సీసా కోసం మీ జీవితాలను ఆగం చేసుకున్నారు,మళ్ళీ ఆగం కాకండి ప్రతీ నెల 5 వేల రూపాయలు ఇంటి కిరాయి చెల్లిస్తే ఏడాదికి 60 వేలు పదేళ్లకు 6 లక్షలు నష్టపోయారు,ఆరోజే మీరు ఆలోచించి నిర్ణయం తీసుకుంటే ఈ 6 లక్షల రూపాయలు మీకు మిగిలేవి కదా నన్ను ఒడగొట్టారని నేను ఏనాడు బాధపడలేదు ఒక రకంగా మంచి పనే చేశారు,నేను ఓడిపోవడం వల్ల నా భార్య నిర్మల కార్పొరేషన్ చైర్మన్ అయ్యింది,నాలుగున్నరేళ్లు నేను పైసలు పంచుతా నా దగ్గర డబ్బులు ఉంటాయి కానీ ఎన్నికలప్పుడే పైసలు ఉండవు నాకు అదే శాపం వాళ్ళ లాగా నేను కూడా ఓటుకు వెయ్యి ఇయ్యామంటే ఇస్తా కానీ నాది అలా ఆలోచించే స్వభావం కాదు పదేళ్లు అధికారం లేదు. ఇప్పుడు అధికారం లో ఉన్నా, నా మాట చెల్లుతది, సీఎం రేవంత్ రెడ్డి నేను చెబితే వింటడు.జగ్గారెడ్డి గా నేను మాట ఇస్తున్నా సంగారెడ్డి లో ఇల్లు లేని ప్రతీ పేదవాడికి 80 గజాల స్థలం ఇస్తాను అని అన్నారు.

## ఉద్రిక్తంగా సికింద్రాబాద్ ర్యాలీ

సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ తలపెట్టిన ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు నిరసనకారులను ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ తో పాటు ఆల్ఫా హోటల్, మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ర్యాలీగా వెళుతున్న లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులను అరెస్టు చేస్తున్నారు. పెద్ద ఎత్తున సికింద్రాబాద్ ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్తున్న క్రమంలో వారిని నివారిస్తున్నారు. పలువురు కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు..


# సమ్మక్క-సారలమ్మ మహా జాతర కు ప్రభుత్వ యంత్రాంగం భారీ ఏర్పాట్లు.


## తుది దశకు చేరుకున్న ఏర్పాట్లు. క్షేత్ర స్థాయిలోనే ఉండి, ప్రతి విభాగం పనితీరును సమీక్షిస్తున్న అధికార యంత్రాంగం.

హైదరాబాద్, జనవరి 17 :: మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర-2026కు తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. కోట్లాది భక్తులు తల్లుల దర్శనానికి వచ్చే ఈ మహా పర్వంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఈ ఏర్పాట్లన్నింటిపై నిత్యం ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర మంత్రులు, అధికార యంత్రాంగం మేడారంలోనే బస చేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం, సుభిక్ష దర్శనం ప్రథమ ప్రాధాన్యతగా మారింది. ఈ సారి సుమారు మూడు కోట్ల మంది భక్తులు వస్తారనే అంచనాతో, ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు కలిసి సమగ్ర ప్రణాళికతో పని చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతర కోసం మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది, మేడారం పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించనున్నారు. వీరికి అదనంగా 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా తమ సేవలు అందించనున్నారు. మొబైల్ నెట్ వర్క్ కి ఎలాంటి అంతరాయం కలగకుండా 27 శాశ్వత టవర్లతో పాటు తాత్కాలిక పద్ధతిలో 33 మొబైల్ టవర్లను, 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు. ఒక్కో జోన్ కు జిల్లా స్థాయి అధికారి ఇంచార్జ్ గా వ్యవహరిస్తారు. ఒక్కో సెక్టార్ కు మండల స్థాయి అధికారి భాద్యతలు నిర్వర్తిస్తారు. ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం, శివరాం సాగర్, నర్లాపూర్, పడిగాపూర్ వంటి అన్ని కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, అత్యవసర స్పందన బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తుల రాకపోకల్లో ఇబ్బందులు రాకుండా మొత్తం 525 చోట్ల రహదారి సమస్యలను గుర్తించి పరిష్కరించారు. జాతరకు ఉపయోగపడే కొత్త రోడ్లు, మరమ్మత్తులు, కల్వర్టులతో రవాణా వ్యవస్థను బలోపేతం చేశారు. వాహనాల రద్దీ తగ్గించేందుకు అటవీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 1,418 ఎకరాల విస్తీర్ణంలో 42 పార్కింగ్ ప్రాంతాలు సిద్ధం చేశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా నిరంతం తాగు నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 5,482 తాగు నీటి నల్లాలు ఏర్పాటు చేసి భక్తులకు శుద్ధమైన నీటిని అందిస్తున్నారు. జంపన్నవాగులో పవిత్ర స్నానాలు చేసే భక్తుల కోస 119 డ్రెస్సింగ్ రూములు ఏర్పాటు చేయడంతో పాటు నీటి పరిశుభ్రత కోసం ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయనున్నారు. 285 బ్లాకుల్లో 5700 టాయిలెట్లను సిద్ధం చేశారు. వీటికి అధనంగా మొబైల్ టాయిలెట్స్ ను అందుబాటులోకి తేనున్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం 5 వేల మంది సిబ్బందిని, 150 ట్యాంకర్లు, 100 ట్రాక్టర్లు, 18 స్వీపింగ్ మిషిన్లు, 12 జేసీబీ, 40 స్వచ్ఛ ఆటోలు, 16 డోజర్లను రంగంలోకి దింపారు. జాతర ప్రాంతంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా టీజీఎన్పీడీసీఎల్ ద్వారా 196 ట్రాన్స్‌ఫార్మర్లు, 911 విద్యుత్ స్తంభాలు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా 350 మంది సిబ్బందిని నియమించారు. ఆలయాలు, ప్రధాన మార్గాలు, పార్కింగ్ ప్రాంతాల్లో వేల సంఖ్యలో హై పవర్ లైట్లు వెలుగులు పంచుతుండగా, అత్యవసర పరిస్థితుల కోసం 28 డీజిల్ జనరేటర్లు బ్యాకప్‌గా సిద్ధంగా ఉన్నాయి. భక్తులు సులభంగా మేడారానికి చేరుకునేందుకు టీజీఆర్టీసీ ఈసారి 4000 బస్సులను వినియోగంలోకి తెచ్చి 51,000 ట్రిప్పులు నిర్వహిస్తోంది. ప్రత్యేక బస్టాండ్లు, ప్రత్యేక రూట్లతో రవాణా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహిస్తున్నారు. జాతర కోసం 10441 మంది ఆర్టీసీ సిబ్బంది సేవలందించనున్నారు. గంటకు 15 బస్సులు ప్రయాణించేలా ప్లాన్ చేస్తున్నారు. జాతర సమయంలో ఆరోగ్య సేవల కోసం మొత్తం 5,192 మంది వైద్య సిబ్బందిని నియమించారు. భక్తులకు సేవలందించేందుకు 30 అంబులెన్సులు, 40 బైక్ అంబులెన్సులు, 50 పడకల ప్రధాన ఆసుపత్రి, రోజుకు 30 మెడికల్ క్యాంపులు పనిచేస్తాయి. జంపన్నవాగులో ప్రమాదాలను నివారించేందుకు 210 మంది గజ ఈతగాళ్లు, 12 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బంది, 100 ఎాణ=ఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు 15 ఫైర్ బ్రిగేడ్ వాహనాలు, 268 మంది ఫైర్ ఫైటర్లు సిద్ధంగా ఉన్నారు. అటవీ శాఖ ద్వారా పార్కింగ్, రోడ్లతో పాటు పర్యావరణ సంరక్షణ చేపడుతుండగా, ఐటిడీఏ ఆధ్వర్యంలో గిరిజనులకు కొబ్బరి కాయ, బెల్లం, ఇతర వ్యాపారాల కోసం లైసెన్సులు ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారు. మొత్తంగా మేడారం మహాజాతర-2026ను ప్రపంచ స్థాయిలో నిర్వహించాలనే లక్ష్యంతో, అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు త్వరితగతిన తల్లుల దర్శనం, సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోంది.

బాక్స్ ఐటంమేడారం మహా జాతర కు భారీ ఏర్పాట్లు ఇలా.. భక్తుల అంచనా: సుమారు 3 కోట్లు విధుల్లో సిబ్బంది: 21 శాఖలు, 42,027 మంది ఆదివాసీ వాలంటీర్లు: 2,000 మంది పరిపాలనా విభజన: 8 జోన్లు, 42 సెక్టర్లుకమ్యూనికేషన్ - టెక్నాలజీ శాశ్వత మొబైల్ టవర్లు: 27 తాత్కాలిక మొబైల్ టవర్లు: 33 ఎంఖీ సెట్లు: 450అత్యాధునిక వసతులతో మీడియా సెంటర్మేడారం మహా జాతర విశేషాలను దేశ విదేశీ భక్తులకు అనుక్షణం, ఎప్పటికప్పుడు అందించుటకు ప్రింట్, ఎలక్ట్రానిక్, ఇతర ప్రచార, ప్రసార మాధ్యమాల సౌకర్యార్థం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖచే అమ్మవార్ల గద్దెల పక్కన ఉన్న టీటీడీ కళ్యాణ మండపంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయనైనది. ఇక్కడ మీడియా సెంటర్ నుండి, ఫోటోలు, వీడియోలు మరియు వార్తలు నేరుగా పంపించుకొనే ఏర్పాటు చేయడం జరిగింది. మేడారం మీడియా సెంటర్ లో కల్పించిన వసతులు-- 100+100 ఎజూఎం సామర్ధం కలిగిన ఇంటర్నెట్ సదుపాయం.-- 20 హై కన్ఫిగేషన్ కంప్యూటర్లు.-- జిరాక్స్ మిషన్, ఫ్యాక్స్, ప్రింటర్లు-- ల్యాండ్ ఫోన్ సౌకర్యంతో పాటు, భోజన వసతి కూడా కల్పించడం జరిగింది. రవాణా - పార్కింగ్ పార్కింగ్ స్థలాలు: 42 మొత్తం విస్తీర్ణం: 1,418 ఎకరాలు టీజీఎస్ఆర్టీసీ బస్సులు: 4,000 మొత్తం ట్రిప్పులు: 51,000 ఆర్టీసీ సిబ్బంది: 10,441 తాగునీరు డ్రెస్సింగ్ రూములు తాగునీటి నల్లాలు: 5,482 జంపన్నవాగు వద్ద డ్రెస్సింగ్ రూములు: 119 పారిశుధ్యం బ్లాకులు: 285 టాయిలెట్లు: 5,700 పారిశుధ్య సిబ్బంది: 5,000 ట్యాంకర్లు: 150 ట్రాక్టర్లు: 100 స్వీపింగ్ మెషిన్లు: 18 జేసీబీలు: 12 స్వచ్ఛ ఆటోలు: 40 డోజర్లు: 16 విద్యుత్ - లైటింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు: 196 విద్యుత్ స్తంభాలు: 911 విద్యుత్ లైన్లు: 65.75 కి.మీ విద్యుత్ సిబ్బంది: 350 డీజిల్ జనరేటర్లు (బ్యాకప్): 28 వైద్యం వైద్య సిబ్బంది: 5,192 అంబులెన్సులు: 30 బైక్ అంబులెన్సులు: 40 ప్రధాన ఆసుపత్రి: 50 పడకలు రోజుకు మెడికల్ క్యాంపులు: 30 జంపన్నవాగు భద్రత ఈతగాళ్లు: 210 సింగరేణి రెస్క్యూ: 12 ఎాణ=ఖీ బృందాలు: 100 అగ్నిమాపక సిబ్బంది ఫైర్ బ్రిగేడ్ వాహనాలు: 15 ఫైర్ ఫైటర్లు: 268


# సమ్మక్క సారలమ్మ జాతర ప్రాశస్తం







హైదరాబాద్, జనవరి 17 :: తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందింది. అందుబాటులో ఉన్న సమాచారం అనుసరించి, ఈ జాతర యొక్క ప్రాశస్త్య మేమనగా 12వ శతాబ్దంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాతంలోని పొలవాసను పాలించే ఆదివాసి దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజు కిచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు సారలమ్మ, జంపన్న ఇద్దరు సంతానం. కాకతీయులకు ప్రతీ సంవత్సరం చెల్లించే కప్పం కట్టలేదన్న కారణంతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తుతాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు మేడారం పోయి అజ్ఞాత వాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా వుంటూ కరువు కాటకాల కారణంగా కప్పం కట్టలేక పోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ ఆదివాసిల సార్వభౌమునికి వ్యతిరేకంగా తిరుగుబాటు భావాజాలాన్ని నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణాలతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు. సాంప్రదాయ



ఆయుధాలు ధరించి పోరాడిన పగిడిద్దరాజు, నమ్మక్క, సారక్క, జంపన్న, గోవిందరాజులు విరోచితంగా పోరాటం చేసినప్పటికీ సుశిక్షుతులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుంచి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది. ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది. ఆదివాసి మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యచకితుడు అవుతాడు. చివరికి సమ్మక్కను కాకతీయుల సైన్యం వెనుక వైపు నుండి బరిసెతో పొడుస్తారు. శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్టవైపు వెళుతూ మార్గమధ్యములోనే అదృశ్యమవుతుంది. సమ్మక్కను వెతుక్కుంటూ వెళ్ళిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు. కానీ ఆ ప్రాంతంలో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల కుంకుమ భరణ లభిస్తుంది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క - సారలమ్మ జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈసారి 2026 లో జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28-01-2026 నాడు కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజులను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు. రెండవ రోజున 29-01-2026 సమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకొని వచ్చి గద్దెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు.

# మేడారంపై పోలీసుల డేగ కన్ను.

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన....మంత్రి సీతక్క. 450 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన నిఘా. భద్రత విషయంలో ఎలాంటి రాజీ వద్దు.





మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మేడారంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, అక్కడి నుంచి కొనసాగుతున్న భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. జాతర ప్రాంతం అంతటా సుమారు 450 సీసీ కెమెరాల ద్వారా పోలీసులు కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై జాతర ప్రాంగణంలో జరుగుతున్న కార్యక్రమాలు, భక్తుల రాకపోకలు, జనసాంద్రత పరిస్థితులను మంత్రి సీతక్క ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరిగితే పోలీసులు ఎలా స్పందిస్తారు, ముందస్తు చర్యలు, సన్నాహాలు ఏమిటన్న అంశాలను పోలీస్ అధికారులు మంత్రికి వివరించారు. భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రతి చిన్న అంశాన్ని కూడా అప్రమత్తతతో పర్యవేక్షించాలని మంత్రి సీతక్క పోలీస్ అధికారులకు స్పష్టంగా ఆదేశించారు. భక్తులు నిర్భయంగా, ప్రశాంతంగా జాతరలో పాల్గొనేలా భద్రతా ఏర్పాట్లు ఉండాలని, పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్., జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాకినాడలో 84,000 కోట్ల పెట్టుబడి అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు

కాకినాడ, జనవరి 17,ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో సరికొత్త చరిత్ర లాంటి పెట్టుబడి రానుంది. కాకినాడ కేంద్రంగా ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సంస్థ సిద్ధమైంది. సుమారు 10 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ. 84,000 కోట్లు భారీ పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా ఏటా 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేయనున్నారు. ఈ మెగా ప్రాజెక్టుకు అవసరమైన విద్యుత్తు కోసం 7.5 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని , 1 గిగావాట్ పంప్డ్ హైడ్రో స్టోరేజీని వినియోగించనుండటం విశేషం. ఇది భారతదేశం నుండి అంతర్జాతీయ మార్కెట్‌కు గ్రీన్ ఎనర్జీని ఎగుమతి చేసే తొలి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా నిలవనుంది.ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ వ్యాల్యూ చైన్‌లో కీలక భాగస్వామిగా మారుతోంది. ఇక్కడ ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను జర్మనీ, సింగపూర్ , జపాన్ వంటి అగ్రదేశాలకు ఎగుమతి చేయనున్నారు. పర్యావరణ హితమైన ఇంధన తయారీలో అత్యాధునిక సాంకేతికతను వాడటం ద్వారా ఏపీ పారిశ్రామికంగా కొత్త పుంతలు తొక్కనుంది. కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా, ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 8,000 మంది యువతకు ఉన్నత స్థాయి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఇది కాకినాడ ప్రాంత ఆర్థిక ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేస్తుందని భావిస్తున్నారు.ఈ భారీ ప్రాజెక్టుపై మంత్రి నారా లోకేష్ అత్యంత ఆనందం వ్యక్తం చేశారు. కాకినాడలో ఈ మెగా ప్రాజెక్టు ఏర్పాటు కావడం ఏపీకి గర్వకారణం. ఇది రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో ఒక మైలురాయి అని ఆయన పేర్కొన్నారు. భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ మళ్లీ పెట్టుబడుల గమ్యస్థానంగా మారుతోందని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి హబ్‌గా మార్చడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందాలు పూర్తి కావడంతో, త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న ఈ ఎగుమతి టెర్మినల్ ద్వారా కాకినాడ పోర్టు గ్లోబల్ గ్రీన్ గేట్‌వేగా మారుతుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు రాష్ట్రానికి భారీ ఆదాయం, యువతకు ఉపాధి కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది. పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచేలా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఇలాంటి మెగా ప్రాజెక్టులు రాష్ట్రానికి రావడానికి దోహదపడుతున్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## సచివాలయ ఉద్యోగులకు ఫేషియల్ అటెండన్స్

విజయవాడ జనవరి 17, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ , వార్డు సచివాలయ వ్యవస్థను మరింత జవాబుదారీగా మార్చేందుకు సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇకపై సచివాలయ సిబ్బంది అందరికీ ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల సమయపాలనపై వస్తున్న ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన సర్కార్, టెక్నాలజీ సాయంతో పనితీరును మెరుగుపరచాలని భావిస్తోంది. ఈ మేరకు సంబంధిత శాఖాధికారులు ఇప్పటికే ప్రాథమిక ఉత్తర్వులు జారీ చేశారు.కొత్త నిబంధనల ప్రకారం, సచివాలయ ఉద్యోగులు ఉదయం నిర్ణీత సమయానికే విధులకు హాజరు కావాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా ఆలస్యంగా వస్తే, ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరుతుంది. నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ సార్లు ఆలస్యంగా వస్తే, ఆ రోజు వేతనంలో కోత విధించేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తున్నారు. బయోమెట్రిక్ విధానంలో ఉన్న లోపాలను అరికట్టేందుకు, ఒకరి బదులు మరొకరు హాజరు వేసే అవకాశం లేకుండా ఈ ఫేషియల్ అటెండెన్స్‌ను ప్రవేశపెడుతున్నారుసచివాలయ వ్యవస్థ ఉద్దేశమే ప్రజల చెంతకు పాలనను చేర్చడం. అయితే, క్షేత్రస్థాయిలో కొందరు ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించింది. ఈ ఫేషియల్ అటెండెన్స్ వల్ల ఉద్యోగులు కచ్చితంగా కార్యాలయాల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు నిర్ణీత సమయంలో అందుతాయని, వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.ప్రభుత్వ నిర్ణయంపై సచివాలయ ఉద్యోగ సంఘాల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లే సమయంలో ఈ హాజరు విధానం ఇబ్బందికరంగా మారుతుందని కొందరు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సాంకేతిక సర్దుబాట్లు చేయాలని కోరుతున్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదని, పారదర్శకమైన పాలన కోసం ఇలాంటి కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేస్తోంది. రాబోయే కొద్ది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో ఈ విధానం పూర్తిస్థాయిలో అమలులోకి రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకే చేరవేసే లక్ష్యంతో 2019లో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటైంది. ప్రతి 2,000 మంది జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి, అక్కడ వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సుమారు 10 నుండి 11 మంది ఉద్యోగులను నియమించారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల నుండి సంక్షేమ పథకాల లబ్ధి వరకు దాదాపు 500కు పైగా సేవలను స్థానికంగానే అందించడం ఈ వ్యవస్థ ప్రత్యేకత. సచివాలయ సిబ్బందికి తోడుగా గ్రామాల్లో ఉండే వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తారు. పరిపాలనను వికేంద్రీకరించి, అవినీతికి తావులేకుండా పారదర్శకమైన సేవలు అందించడమే ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వం మారిన తర్వాత వాలంటీర్లను కొనసాగించలేదు. ఎక్కువ సేవలు వాట్సాప్ ద్వారానే అందిస్తున్నారు. దీంతో ఉద్యోగులకు పనిలేకుండా పోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## కూటమి ఉన్నట్లా.. లేనట్లా.. మనల్ని కాదన్నట్లు దులిపేసుకుంటున్నారా?

విజయవాడ జనవరి 17,తెలుగుదేశం పార్టీకి సీనియర్ల అవసరం ఖచ్చితంగా కనిపిస్తుంది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా కేవలం చంద్రబాబు నాయుడు మీదనే ఆధారపడి ఉండేలా పార్టీ నడిచేది కాదు. కానీ చంద్రబాబు నాయుడు ఇప్పుడు విదేశాలకు వెళ్లినా, మరొకచోటకు అధికార పర్యటనకు వెళ్లినా విపక్షం చేసే విమర్శలకు మాత్రం సూటిగా సమాధానమిచ్చే సీనియర్ నేతలు కొరవయ్యారనే చెప్పాలి. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఒకరిద్దరు నేతలు తప్ప ఎవరూ పెద్దగా పెదవి విప్పడం లేదు. ఇక కొత్తగా వచ్చిన నేతలు ప్రతిపక్ష పార్టీ చేసే విమర్శలకు ఘాటుగా కౌంటర్ ఇవ్వలేకపోతున్నారు. వారి కౌంటర్లు ప్రజల్లోకి బలంగా వెళ్లలేకపోవడం పార్టీకి మైనస్ గా మారిందన్నది అందరూ అంగీకరిస్తున్నదే.మరొకవైపు కూటమిలో ఉన్న మిత్రపక్షాలు తమను కాదన్నట్లు వ్యవహరించడం చర్చనీయాంశమైంది.కూటమి ప్రభుత్వం ఏర్పాటయి పద్దెనిమిది నెలలు కావస్తుంది. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుంది. అలాగే అభివృద్ధి పనులను కూడా అంతేస్థాయిలో ముందుకు తీసుకెళుతుంది. రాష్ట్ర భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని అనేక నిర్ణయాలు తీసుకుంటుంది. మరొకవైపు కూటమి ఉన్నట్లా లేన్నట్లా అన్న అనుమానం కూడా కలుగుతుంది. టీడీపీని కానీ, చంద్రబాబును కానీ విపక్షాలు విమర్శిస్తే అందులో మిత్ర పక్షాలు పెద్దగా పట్టించుకోవడం లేదు. జనసేన నేతలు కానీ, బీజేపీ లీడర్లు కానీ విపక్షాలకు కౌంటర్ ఇవ్వడం లేదు. వారు ఎందుకు మౌనంగా ఉంటున్నారో తెలియదు కానీ కూటమి ప్రభుత్వంపై చేసే విమర్శలకు కూడా టీడీపీ నేతలే కౌంటర్ ఇవ్వాల్సిన దయనీయ స్థితిని చూడాల్సి ఉంది. మెడికల్ ప్రయివేటు కళాశాలల ప్రయివేటీకరణపై కూడా మిత్ర పక్షాల నుంచి పెద్దగా స్పందన రాలేదు.నిజానికి చంద్రబాబు విదేశాల్లో ఉన్న సమయంలో భోగాపురం ఎయిర్ పోర్టులో తొలి విమానం ల్యాండ్ అయింది. దీనిపై వైసీపీ తమ ప్రభుత్వ హయాంలో భోగాపురం చాలా వరకూ పూర్తయిందని చెప్పుకుంది. టీడీపీ నేతలు మినహా జనసేన, బీజేపీ నేతలు అసలు స్పందించలేదు. అసలు తమను కాదన్నట్లుగానే వారు వ్యవహరించారు. అలాగే రాయలసీమ ఎత్తిపోతల పథకంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కూడా ఒకరిద్దరూ టీడీపీ నేతలు కౌంటర్ ఇచ్చారు తప్పించి జనసేన, బీజేపీలు తమది కాదన్నట్లు వ్యవహరించడం కూడా రాజకీయంగా చర్చనీయాంశమైంది. అసలు కూటమిలో ఏం జరుగుతుందన్న అనుమానం మాత్రం టీడీపీ నేతల్లో కలుగుతుంది. మరి దీనికి సమాధానం ఎవరు చెబుతారన్నది చూడాలి.

## ఈశాన్య సైన్యం మోహరింపు.. బంగ్లాదేశ్‌లో మొదలైన వణుకు

న్యూఢిల్లీ, జనవరి 17, (న్యూస్ పల్స్) భారత ప్రభుత్వం హఠాత్తుగా సైన్యాన్ని త్రిపుర, మిజోరాం వైపు తరలిస్తోంది. వాస్తవంగా ఈ రాష్ట్రాలకు ఎలాంటి ముప్పు లేదు. కానీ ఈశాన్య రాష్ట్రాల్లో సైనిక కార్యకలాపాలు వేగవంతం చేస్తోంది. 1971 యుద్ధంలో అగర్తల భారత కేంద్రంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సహాయం చేసినట్లుగా ఇప్పుడు కొత్త పరిణామాలు సూచిస్తున్నాయి. బంగ్లాదేశ్ చిట్టగాంగ్ హిల్ ట్రాక్‌లో జరుగుతున్న ఘర్షణలు ఇందుకు కారణం.బంగ్లాదేశ్ మైదానాల మధ్య చిట్టగాంగ్ హిల్ ట్రాక్ కొండలు, అడవులతో భారత్ (మిజోరాం, త్రిపుర), బర్మాను వేరుచేస్తుంది. ఇక్కడ 13 గిరిజన తెగలు (జోమా పీపుల్) బుద్ధిస్టులు, హిందువులు, క్రై స్తవులుగా ఉన్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ ముస్లిం స్థిరనివాసులను పెంచి గిరిజనుల సంఖ్యను తగ్గించాయి. కుకీ చిన్ నేషనల్ ఫ్రంట్ (కేఎన్ఎఫ్) ఏడాదిన్నరగా బంగ్లాదేశ్ ప్రభుత్వంతో పోరాడుతోంది. ఈ ప్రాంతం దేశ భూభాగంలో 20?25% ఉంటుంది, చిట్టగాంగ్ పోర్టు కీలకం.ఘర్షణల వల్ల గిరిజనులు మిజోరాం, త్రిపురలోకి ప్రవేశిస్తున్నారు. భారత్ వారికి పునరావాసం, మానవీయ సహాయం అందిస్తోంది. గూఢచార సంస్థలు బంగ్లాదేశ్‌లో శరణార్థులతో చర్చలు జరిపాయి. బంగ్లాదేశ్ భారత్ ఆయుధాలు, శిక్షణ ఇస్తోందని అనుమానిస్తోంది.1971 ముందు ఆగస్టు 15న చిట్టగాంగ్‌లో త్రివర్ణ పతాకం ఎగిరింది. పాకిస్తాన్ ఆక్రమించి ముస్లింలను స్థిరపరిచింది. 1969 కప్తా డ్యాం గిరిజనులను తరిమేసింది. ఈ చరిత్ర మధ్య భారత్ 1971లో అగర్తల నుంచి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి సహకరించింది.చిట్టగాంగ్ హిల్ ట్రాక్ భారత్‌లోని రెండు, బర్మాలోని రెండు ప్రాంతాలతో లింక్. దీన్ని ఉపయోగించుకుంటే చికెన్ నెక్‌పై ఒత్తిడి తగ్గుతుంది. కేఎన్ఎఫ్ గెరిల్లా దాడులు బంగ్లాదేశ్ సైన్యాన్ని ఇబ్బంది పెడుతున్నాయి. భారత మద్దతు, బర్మా ఉగ్రవాదుల సహకారం అనుమానాలు పెరుగుతున్నాయి.మహ్మద్ యూనస్ అధికారంలోకి వచ్చాక హిందువులపై 2,900 దాడులు జరిగాయి. చిట్టగాంగ్ పోర్టు, భూభాగ నష్ట ప్రమాదం బంగ్లాదేశ్‌ను భయపెడుతోంది. భారత సైన్య మోహరాయనం దీన్ని మరింత తీవ్రతరం చేస్తోంది. బంగ్లాదేశ్ భారత్‌ను నిందించకపోయినా ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# ముంబై తరహాలో విశాఖ నగరం

విశాఖపట్టణం జనవరి 17 సాగరతీరం విశాఖపట్నం అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగా ముంబై తరహాలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఏపీ నుంచి అధికారుల బృందం ముంబైలో పర్యటించింది. సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ విధానాలను అధ్యయనం చేసింది. ఆ విధానాలను ఇక్కడ అమలు చేసేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖపట్నం రూపురేఖలు త్వరలోనే మారిపోనున్నాయి. ముంబై తరహాలో విశాఖపట్నాన్ని అభివృద్ధి చేసేందుకు అడుగులు పడుతున్నాయి. ఈ దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన నేషనల్ గ్రోత్ హబ్‌లో భాగంగా, విశాఖపట్నాన్ని గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం ముంబైలో విజవంతమైన సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ , ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ తరహా విధానాలను ఏపీ ప్రభుత్వం పరిశీలిస్తోంది.మరోవైపు విశాఖ గ్రోత్ హబ్ కార్యక్రమం కింద.. కైలాసగిరి, భీమిలి మధ్య బే సిటీని అభివృద్ధి చేయాలని నీతి ఆయోగ్ సూచించింది. విశాఖపట్నం 2.0ను భోగాపురం విమానాశ్రయం వరకు విస్తరించాలని, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం చుట్టూ ఏరోసిటీ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. ఈ ప్రణాళికను ముందుకు తీసుకెళ్లడానికి.. ఆంధ్రప్రదేశ్ అధికారుల బృందం జనవరి 12, 13 తేదీలలో పట్టణ అభివృద్ధి నమూనాలను అధ్యయనం చేయడానికి ముంబైని సందర్శించింది. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా ల్యాండ్ మానిటైజేషన్, ఈూఎ ప్రీమియంల ద్వారా నిధులు ఎలా సమకూర్చుకోవాలో వీరు అధ్యయనం చేశారు.ఈ సందర్భనలో భాగంగా సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆర్థికంగా స్వయం సమృద్ధిని ఎలా సాధించాయనే దానిపై అధ్యయనం జరిపారు. అలాగే ప్రతిపాదిత భోగాపురం ఏరోసిటీ, వైజాగ్ 2.0 ప్రాజెక్టులకు బెంచ్‌మార్క్‌లుగా అఎఆఅూ నవీ ముంబై, (నవీ ముంబై ఎయిర్‌పోర్ట్ ఇన్‌ఫ్లుయెన్స్ నోటిఫైడ్ ఏరియా) నమూనాలను అధ్యయనం చేశారు. మరోవైపు ప్రస్తుతం దాదాపు రూ. 14,000 కోట్ల వార్షిక బడ్జెట్‌తో పనిచేస్తుంది, ఎక్కువగా భూమి, రియల్ ఎస్టేట్ ఆధారిత ఆదాయాల ద్వారా నిధులు సమకూరుస్తుంది.మరోవైపు నీతి ఆయోగ్ ఇటీవల డెవలపింగ్ విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ యాజ్ గ్లోబల్ ఎకనమిక్ హబ్ అనే పేరుతో నివేదికను విడుదల చేసింది, ఈ ఎకనమిక్ రీజియన్.. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు తొమ్మిది జిల్లాలను కవర్ చేస్తుంది. నీతి ఆయోగ్ నేషనల్ గ్రోత్ హబ్ కార్యక్రమం కింద విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ ఎంపిక చేశారు. మరోవైపు ముంబై నుంచి నేర్చుకున్న వాటి ఆధారంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ల్యాండ్ వాల్యూ క్యాప్చర్, ల్యాండ్ మానిటైజేషన్ పాలసీలను అనుసరించనుంది.

ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్ వైజాగ్ 2.0 ఆలోచన చేస్తున్నారు. దక్షిణాన విశాఖపట్నం ఓడరేవు నుంచి ఉత్తరాన భోగాపురం విమానాశ్రయం వరకు 200-250 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ఆలోచన చేస్తున్నారు. అలాగే వైజాగ్ బే సిటీని 40 చదరపు కిలోమీటర్ల ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్‌గా ప్రతిపాదించారు. కైలాసగిరి, భీమిలి మధ్య 25 కి.మీ తీరప్రాంతాన్ని వాటర్‌ఫ్రంట్ నగరంగా మార్చాలని ఆలోచనలు చేస్తున్నారు.మరోవైపు మధురవాడ, కాపులుప్పాడ, ఆనందపురంలోని ఐటీ, డేటా సెంటర్ హబ్‌లు, భోగాపురం ఏరోసిటీ, వైజాగ్ బే సిటీ వంటి ప్రాజెక్టుల ద్వారా విశాఖ రూపురేఖలు మారుతాయని భావిస్తున్నారు.

## స్కిల్ డెవలప్ మెంట్ కేసు.. క్లోజేనా

విజయవాడ, జనవరి 17, ఏపీ సీఎం చంద్రబాబుకు మంచి రోజులు నడుస్తున్నాయి. ఆయన ఎన్ని రకాల ఇబ్బందులు పడ్డారో తెలియనిది కాదు. ఆయన అధికారంలోకి రావడం అసాధ్యం అనుకున్న రీతిలో.. సుసాధ్యం చేసి చూపించారు. కూటమి కట్టి తిరుగులేని విజయం సాధించారు. 164 అసెంబ్లీ సీట్లతో ఘనవిజయం పొందారు. దాదాపు ఏడాదిన్నర పాలనను కూడా పూర్తి చేసుకున్నారు. అయితే ఎప్పుడైతే జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును అరెస్టు చేశారో.. అప్పుడే ఆయనకు టర్నింగ్ పాయింట్ అయింది. అది మొదలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యింది. అయితే అప్పట్లో పెట్టిన కేసులు ఒక్కొక్కటి కూటమి వచ్చాక క్లోజ్ అవుతున్నాయి. అందులో ప్రధానమైన స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసును కూడా ఏసీబీ కోర్టు కొట్టి వేసింది. చంద్రబాబుతో సహా 37 మందిపై విచారణను మూసివేస్తున్నట్లు కోర్టు స్పష్టం చేసింది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో చంద్రబాబు అవినీతి కేసుల్లో అరెస్టయిన సంగతి తెలిసిందే. ప్రధానంగా స్కిల్ డెవలప్మెంట్ పేరిట భారీ కుంభకోణానికి తెర తీసారని అప్పట్లో సిఐడి కేసు నమోదు చేసింది. రూ.371 కోట్లు దుర్వినియోగం చేసినట్లు చూపింది. ఈ కేసుల్లో అప్పటి సీఎం చంద్రబాబును బాధ్యుడిని చేసింది. 2023 సెప్టెంబర్ 9న సిఐడి అధికారులు చంద్రబాబును అరెస్టు చేశారు. 52 రోజులపాటు చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. 2023 అక్టోబర్ 31న కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు చంద్రబాబు. అటు తరువాత కూడా చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని వైసిపి ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. కానీ చివరకు అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో అప్పట్లో చంద్రబాబుకు పోరాట లభించింది..అయితే అప్పట్లో చంద్రబాబుపై ఒక్క స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసు మాత్రమే కాదు. ఓ ఐదు కేసులను పెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో కేసులో ఆయనకు విముక్తి లభిస్తూ వచ్చింది. అయితే స్కిల్ స్కామ్ కేసులో సిఐడి సమగ్ర దర్యాప్తు పూర్తి చేసి ఏసీబీ కోర్టులో తుది నివేదికలు దాఖలు చేసింది. అయితే ఈ కేసులో తీర్పును వెలువరించే ముందు తన వాదనలు వినాలని స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అప్పటి చైర్మన్ అజయ్ రెడ్డి ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కోర్టులో వాదనలు కూడా జరిగాయి. అన్ని పక్షాల వాదనలను పరిగణలోకి తీసుకున్న కోర్టు అజయ్ రెడ్డి పిటిషన్ ను కొట్టివేసింది. మిస్టేక్ ఆఫ్ షార్ట్ కారణంగా చూపుతూ నిందితులపై విచారణను మూసివేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. చంద్రబాబుతో సహా 37 మంది నిందితులకు ఆరోపణల నుంచి విముక్తి కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## చికెన్, మటన్ ధరలకు రెక్కలు

విశాఖపట్టణం జనవరి 17,సంక్రాంతి పండుగ వేళ చికెన్ ధరలు భారీగా పెరిగాయి. గతంలో రూ. 200 ఉన్న చికెన్ ధర.. ప్రస్తుతం రూ. 350 వరకు చేరింది. దీంతో చాలా మంది సీఫుడ్‌పై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కనుమ పండుగ సందర్భంగా విశాఖ ఫిష్ హార్బర్ జనసంద్రంగా మారింది. చేపలు, రొయ్యలు కొనుగోలు చేయడానికి జనం బారులు తీరారు. తెల్లవారు జామున 5 గంటల నుంచే ఎక్కువ సంఖ్యలో జనం వచ్చారు.సంక్రాంతి పండుగ సందర్భంగా చికెన్ ధర కొండెక్కి కూర్చుంది. కొద్దినెలల క్రితం కిలో చికెన్ (స్కిన్‌లెస్) ధర రూ. 200 ఉండగా.. నెల క్రితం రూ. 220 నుంచి రూ. 250 వరకు చేరింది. డిసెంబర్‌లో క్రిస్మస్ పండుగ నాటికి.. రూ. 270- 280కి చేరింది. ఇక కొత్త సంవత్సరం ప్రారంభంలోనే కోడి మాంసం ధరలు విపరీతంగా పెరిగాయి. ఇటీవల రూ. 300కు వరకు పెరిగిన చికెన్ రేటు.. పండుగ మొదలయ్యే సరికి రూ. 350 వరకు వెళ్లింది. కాగా, కనుమ పండుగ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో చికెన్ రేట్లు పెరిగాయి. విజయవాడలో కిలో స్కిన్ లెస్ చికెన్.. రూ. 350కి చేరింది. హైదరాబాద్‌లో చికెన్ రూ. 300 నుంచి 350 మధ్య ఉంది. అంతేకాకుండా మటన్ కూడా రూ. 1,050గా ఉంది. సాధారణ రోజులతో పోలిస్తే.. పండగ పూట చికెన్, మటన్ రేట్లు పెరిగాయి. దీంతో ప్రజలు సీఫుడ్ వైపు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ ఫిష్ హార్బర్‌లో.. చేపలు రొయ్యల కోసం ఎక్కువ సంఖ్యలో వచ్చారు.కనుమ సందర్భంగా విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ జనసంద్రంగా మారింది. చేపలు, రొయ్యల కోసం జనం అధిక సంఖ్యలో వచ్చారు. తెల్లవారుజామునే విశాఖ హార్బర్‌కు క్యూ కట్టారు. చేపలు, రొయ్యల కోసం బారులు తీరారు. దీంతో ఫిషింగ్ హార్బర్ మొత్తం నాన్వెజ్ ప్రియులతో నిండిపోయింది. చికెన్ రేట్లు పెరగడంతో.. కొనుగోలు చేయాలన్నా ఆలోచించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో.. చేపలు, రొయ్యలకు డిమాండ్ ఏర్పడింది. సైజును బట్టి బుట్ట రొయ్యలు రూ. 2 వేలకు పైగా ధర పలుకుతోంది. అయితే ఇక్కడ కూడా ధరలు ఎక్కువగా చెబుతున్నారని నాన్‌వెజ్ ప్రియులు వాపోతున్నారు.కొన్ని నెలల క్రితం చికెన్‌కు డిమాండ్ సరిగా లేకపోవడంతో పౌల్ట్రీ ఫారాల యజమానులు నష్టాలు చవిచూశారు. దీంతో ఉత్పత్తి తగ్గించారు. ఈ కారణంగానే.. ప్రస్తుతం ఉన్న డిమాండ్‌కు సరిపడా సప్లై చేయలేకపోతున్నారు. న్యూఇయర్, సంక్రాంతి పండుగ రావడంతో డిమాండ్ మరింత పెరిగింది. దానికి సరిపడా ఉత్పత్తి లేక కంపెనీలు ధరలు పెంచుతున్నాయి.కాగా, చికెన్ రేటు పెరగడానికి కోళ్లకు వేసే దాణా కూడా కారణమని తెలుస్తోంది. దాణాలో ప్రధానమైన మొక్కజొన్న వంటి పంటల ఉత్పత్తి తగ్గిపోవటంతో.. ధర పెరిగినట్లు సమాచారం.

దీనికి తోడు హేచరీస్‌లో కోడి పిల్లకు రూ. 25 నుంచి రూ. 30 ఉన్న ధర.. ప్రస్తుతం రూ. 40గా పైగా పలుకుతోంది. ఇవేకాక పౌల్ట్రీ ఫారాల నిర్వహణ ఖర్చులు కూడా పెరగడం ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు.

## ఏప్రిల్ నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ: కేంద్ర ఎన్నికల సంఘం




న్యూ డిల్లీ జనవరి 16 తె లుగు రాష్ట్రాలు ఎపి, తెలంగాణల్లో ఏప్రిల్ నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను మొదలు పెట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసిఐ) అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో ఎస్ఐఆర్ ప్రారంభించి, మే నెల మూడవ వా రానికి ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. కాగా కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియ తొలి దశను బిహార్ లో పూర్తి చేయగా ప్రస్తుతం రెండో దశలో దేశంలోని 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగిస్తోంది. రెండవ దశలో గుజరాత్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ వంటి పలు రాష్ట్రాల్లో కొ నసాగుతున్న ఎస్ఐఆర్ తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఎపి, తెలంగాణతో పాటు మరికొన్ని రాష్ట్రా ల్లో మూడవ దశ ఎస్ఐఆర్ ప్రక్రియను చేపడతామని అధికారులు వెల్లడించారు. అయితే ఈ ప్రక్రియపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్న విషయం తెలిసిందే.

# పాపం... బాబు..

తిరుపతి, జనవరి 17, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పుంగనూరు నియోజకవర్గ పాలిటిక్స్ సమ్‌థింగ్ స్పెషల్. వైసీపీ మాజీ మంత్రి, ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫ్యామిలీదే అక్కడ హవా. 2009 నుంచి పుంగనూరులో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న పెద్దిరెడ్డి దూకుడుకు బ్రేకులు వేసేందుకు టీడీపీ అనేక ఎత్తులు వేసింది. 2024 ఎన్నికల్లో స్పెషల్‌గా టార్గెట్ చేసినా, ఆయన విజయాన్ని మాత్రం టీడీపీ ఆపలేకపోయిందన్న చర్చ ఉంది. గత ఎలక్షన్స్‌లో పెద్దిరెడ్డి చేతిలో టీడీపీ నేత చల్లా బాబు ఓటమి పాలయ్యారు. ఎమ్మెల్యేగా ఓడినా..రాష్ట్రంలో అధికారం రావడంతో ఇక తిరుగుండదని భావించారట చల్లా బాబు.ఎన్నో సవాళ్లను ఫేస్ చేస్తూ దాడులు, కేసుల పాలయ్యాయని వాపోతున్నారట. 2023లో టీడీపీ అధినేత చంద్రబాబు పుంగనూరు పర్యటనలో జరిగిన విధ్వంసంలో నమోదైన నాలుగు కేసుల్లో నిందితుడిగా చల్లా బాబు కడప సెంట్రల్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కొంతకాలం అజ్ఞాతంలో ఉండాల్సిన పరిస్థితిని కూడా ఆయన ఎదుర్కొన్నారట. 2024 ఎన్నికల్లో పుంగనూరు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి పెద్దిరెడ్డిని ఓడించలేక పోయినా..ఆయన మెజారిటీని భారీగా తగ్గించారు చల్లా బాబు. ఇలా ప్రతిపక్షంలో ప్రత్యర్థి పార్టీకి టార్గెట్‌గా మారిన చల్లాబాబుకు ఇప్పుడు అధికారం వచ్చాక ప్రయారిటీ దక్కట్లేదట. పవర్‌లోకి వచ్చిన తొలినాళ్లలో కాస్త దూకుడు ప్రదర్శించి హంగామా చేసినా ఇప్పుడు స్పీడు తగ్గించాల్సి వస్తోందట. ఇందుకు ప్రధాన కారణం సొంత పార్టీలోనే కొందరు ఆయన హడావుడికి అడ్డంకులు సృష్టిస్తున్నారట.పుంగనూరు టీడీపీ ఇంచార్జ్‌గా భారీ కాన్వాయ్‌తో..చల్లా బాబు చేస్తున్న హడావుడిని కొందరు సొంత పార్టీ నేతలే డైజెస్ట్ చేసుకోలేకపోతున్నారట. టీడీపీలోనే ఒక వర్గం ఆయన్ను టార్గెట్ చేసి..హైకమాండ్ దగ్గర ఆయన పరపతిని తగ్గించే ప్రయత్నం చేస్తోందట. ఇది చల్లా బాబుకు ఇబ్బందిగా మారిందంటున్నారు. ఆయన అనుచరుల హడావుడిపైనా అధిష్టానానికి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో చల్లా బాబు పవర్‌కు బ్రేకులు వేసినట్లైందట. దీంతో చల్లాబాబు కూడా దూకుడును తగ్గించారట. జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో సన్నిహితంగా ఉంటూ పుంగనూరులో మరింత బలపడాలనుకుంటున్న చల్లాబాబుకు సొంత పార్టీ నేతల పెడుతున్న ఇబ్బందులు హెడెక్‌గా మారాయట.నామినేటెడ్ పదవుల విషయంలో కూడా ఆయన వర్గానికి ఇంపార్టెన్స్ దక్కకపోవడంతో చల్లాబాబు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారట. టీడీపీ అధికారంలోకి వస్తే తమ నాయకుడికి ప్రాధాన్యత ఉంటుందని భావించిన చల్లా అనుచరులు, టీడీపీ క్యాడర్ కూడా నిరాశ చెందుతుందట. పుంగునూరులో చల్లా బాబును వ్యతిరేకిస్తున్న ఒక వర్గం..హైకమాండ్‌కు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తుందట. పుంగనూరులో చల్లాబాబు దూకుడుతో పార్టీ బలపడిందన్న అభిప్రాయం క్యాడర్‌లో ఉన్నా..ఆయనకు దక్కని ప్రాధాన్యత గురించే ఇప్పుడు ఎక్కువగా చర్చ జరుగుతోందట. దీంతో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ నుంచి, అధికారంలోకి వచ్చాక సొంత పార్టీలోని ఒక వర్గానికి టార్గెట్‌గా మారి చల్లా బాబు పొలిటికల్ ట్రబుల్స్ ఫేస్ చేస్తున్నారట.

# ఇరాన్ నుంచి స్వదేశానికి చేరుకున్న భారతీయులు

న్యూఢిల్లీ ఇరాన్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు, అల్లర్లు, ఇంటర్నెట్ నిలిపివేత నేపథ్యంలో భారత ప్రభుత్వం అక్కడ చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మొదటి బ్యాచ్గా 292 మంది భారతీయులు, వీరిలో ఎక్కువ మంది వైద్య విద్యార్థులు, ఉమ్రా యాత్రికులు, వ్యాపారవేత్తలు శనివారం తెల్లవారుజామున టెహ్రాన్ నుండి ఢిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇరాన్ ఎయిర్స్పేస్ తాత్కాలికంగా తెరవడంతో చార్టర్డ్ విమానం ద్వారా ఈ తరలింపు సాధ్యమైంది.

# కశ్మీర్ లో పాక్ కు చావుదెబ్బ

శ్రీనగర్, జనవరి 17, (న్యూస్ పల్స్) దేశంలో పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ముఖ్యంగా జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాలని లక్ష్యంగా పెంట్టుకుంది. ఇందులో భాగంగానే ఆర్టిక్ 370ని రద్దు చేసింది. ఇందులో భాగంగా ప్రభుత్వ శాఖల్లో దాగి ఉన్న మద్దతుదారుల నెట్‌వర్క్‌ను గుర్తించే పనిలో ఉంది. ఈ ఓవర్‌గ్రౌండ్ వ్యవస్థ ఆయుధాలు, ఆశ్రయాలు, రహస్య సహాయాల ద్వారా ఉగ్రవాదానికి ఆధారం. తాజా చర్యల్లో లష్కర్?ఏ?తొయిబా, జైష్?ఏ?మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్‌కు సహకరించిన ఐదుమంది ప్రభుత్వ ఉద్యోగులను తొలగించి అరెస్టు చేశారు. ఇది 2021 నుంచి జరుగుతున్న వ్యాపక కార్యాచరణలో భాగం.ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగలు చేస్తూ.. ఉవ్రాదులకు సహకరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఐదుగురూ వివిధ రకాలుగా ఉగ్రవాదులకు సహకరించారు. వీరిపై నిఘా పెట్టిన పోలీసులు అరెస్ట్ చేసి ఉద్యోగాల నుంచి తొలగించారు.

మహ్మద్ ఇషాక్:

ఇతను విద్యాలయ ఉపాధ్యాయుడిగా విద్యార్థుల్లో తీవ్రవాద భావాలు నాటి, లష్కర్ నాయకుడు అబు కోలాయ్‌తో కలిసి పనిచేశాడు. 2022లో పట్టుబడ్డాడు.

తారిక్ అహ్మద్ రా..

ఇతను కార్మిక శాఖలో పనిచేస్తూ హిజ్బుల్ ఉగ్రవాది అమీన్ బాబాను పాకిస్తాన్‌కు తప్పించాడు.

ఫారుఖ్ అహ్మద్ భట్..

ఇతను అటవీ విభాగంలో ఉండగా, ఒక శాసనసభ్యుని వాహనంలో హిజ్బుల్ ఉగ్రవాదిని సరిహద్దు దాటించాడు. తారిక్ రాహ్‌తో కలిసి ఈ కుట్ర రచించాడు.

బషీర్ అహ్మద్ మీర్..

ఇంజనీరింగ్ శాఖలో ఆయుధాలు, ఆశ్రయాలు అందించి లష్కర్‌కు మద్దతు ఇచ్చాడు. ఇంట్లో రెండు ఏకే?47లు స్వాధీనం.

మహ్మద్ యూసుఫ్..

ఆస్పత్రి అంబులెన్స్ డ్రైవర్‌గా ఉగ్రవాదులను తరలించి, హిజ్బుల్‌కు సహకరించాడు. ఆస్పత్రి నిర్వాహకుల మద్దతు కూడా బయటపడింది.

ఆర్టికల్ 370 తొలగింపు తర్వాత ప్రభుత్వం ఈ రహస్య నెట్‌వర్క్‌పై దృష్టి పెట్టింది. 2021లో ప్రారంభమైన కార్యాచరణలో ఇప్పటివరకు 85 మంది ఉద్యోగులను తొలగించారు. విద్యా, వైద్య, అటవీ, కార్మిక, ఇంజనీరింగ్ శాఖల్లో ఈ మద్దతుదారులు ఆధారాలు కలిగి ఉగ్రవాదానికి ఆక్సిజన్‌గా పనిచేశారు. ఈ ప్రక్రియ వేగవంతమైతే ఉగ్రవాదం బలహీనపడుతుందని నిపుణులు అంచనా.ఈ నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేయాలంటే కఠిన తనిఖీలు, ఇంటెలిజెన్స్ మానిటరింగ్ కీలకం. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో రాడికలైజేషన్‌ను అరికట్టడం, ఆయుధ పరపతి బ్రేక్ చేయడం అవసరం. ఇది దీర్ఘకాలిక భద్రతకు బలమైన పునాది వేస్తుంది, కశ్మీర్ స్థిరత్వాన్ని నెలకొల్పుతుంది.

# ముంబై ఎన్నికల్లో ఓవైసీ పార్టీ విజయం... ఎన్సీపీ కంటే మెరుగైన ఫలితాలు

ముంబై, జనవరి 17, (న్యూస్ పల్స్) మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీ గణనీయమైన ప్రభావాన్ని చాటుకుంది. కేవలం ముస్లిం ప్రాబల్యం ఉన్న ప్రాంతాలకే పరిమితం కాకుండా.. పట్టణాల్లో కూడా తన ఉనికిని చాటుకుంటూ పలు చోట్ల నిర్ణయాత్మక శక్తిగా ఎదిగింది. ముఖ్యంగా శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కంటే ఎక్కువ స్థానాల్లో ముందంజలో ఉండటం గమనార్హం. ఇక బీఎంసీ పరిధిలో తొలిసారి ఎంఐఎం బోణీ కొట్టింది.ఆసియాలోనే అత్యంత సంపన్న మున్సిపల్ కార్పొరేషన్ అయిన బృహన్ ముంబై కార్పొరేషన్ (బీఎంసీ)లో ఎంఐఎం తన మొదటి విజయాన్ని నమోదు చేసి చరిత్ర సృష్టించింది. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం తన పట్టణ ప్రాబల్యాన్ని చాటుకుంది. ముంబై బీఎంసీలో తొలి సీటును గెలవడంతో పాటు.. రాష్ట్రవ్యాప్తంగా 13 కార్పొరేషన్ల పరిధిలో మొత్తం 89 స్థానాలను గెలుచుకుంది. శంభాజీనగర్, మాలెగావ్ వంటి నగరాల్లో కింగ్ మేకర్ పాత్రను పోషించడమే కాకుండా.. శరద్ పవార్ ఎన్సీపీని వెనక్కి నెట్టి తన రాజకీయ శక్తిని నిరూపించుకుంది.బీఎంసీ ఎన్నికల్లో వార్డు నంబర్ 134 (మాంఖుర్ద్) పరిధిలో ఎంఐఎం పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి మెహజబిన్ ఖాన్ విజయం సాధించారు. బీఎంసీలో ఎంఐఎం గెలుపొందడం ఇది తొలిసారి కావడం విశేషం. తాజా సమాచారం ప్రకారం.. ముంబైలో ఎంఐఎం మొత్తం 4 స్థానాల్లో విజయం సాధించింది. మహారాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల్లో ఎంఐఎం అద్భుత ప్రదర్శన కనబరిచింది.ఛత్రపతి శంభాజీనగర్ మున్సిపల్ ఎన్నికల్లో ఏకంగా 24 స్థానాలను కైవసం చేసుకున్న ఎంఐఎం ప్రధాన పోటీదారుగా నిలిచింది. మాలెగావ్ కార్పొరేషన్ ఎన్నికల్లో 20 స్థానాల్లో గెలుపొంది.. తన పట్టును నిరూపించుకుంది. ధూలే మున్సిపల్ ఎన్నికల్లో 8 స్థానాలు, సోలాపూర్ ఎన్నికల్లో 8 సీట్లు, నాందేడ్‌లో 8 8 స్థానాల్లో విజయం సాధించింది. థానేలో 5, అమరావతిలో 6 స్థానాలను ఎంఐఎం పార్టీ కైవసం చేసుకుంది. బీజేపీకి కంచుకోట అయిన నాగపూర్‌లో కూడా ఎంఐఎం 4 స్థానాలను గెలుచుకుని అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.ఈ ఎన్నికల ట్రెండ్స్ ప్రకారం.. మహారాష్ట్ర వ్యాప్తంగా ఎంఐఎం సుమారు 89 స్థానాల్లో విజయం సాధించింది. ఇది శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (27 స్థానాలు) కంటే చాలా ఎక్కువ కావడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పట్టణ ఓటర్లు, ముఖ్యంగా మైనారిటీలు ఉన్న ప్రాంతాల్లో ఒవైసీ పార్టీ వైపు మొగ్గు చూపడం ఈ ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

## బెట్టింగ్ యాప్ లపై కొరడా..

న్యూఢిల్లీ, జనవరి 17, (న్యూస్ పల్స్) బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వెబ్‌సైట్లపై కేంద్రం కొరఢా ఝుళిపించింది. ఆన్‌లైన్ జూదం, బెట్టింగ్ వల్ల యువత ఆర్థికంగా చితికిపోకుండా ఉండేందుకు కేంద్రం తాజాగా 242 చట్ట విరుద్ధమైన వెబ్‌సైట్లను బ్లాక్ చేసింది. అక్టోబర్ 2025 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త గేమింగ్ చట్టం ప్రకారం ఇప్పటివరకు దాదాపు 8 వేల వెబ్‌సైట్లపై నిషేధం విధించింది. నగదు ప్రమేయం ఉన్న ఆన్‌లైన్ గేమ్స్‌ను నిర్వహిస్తే భారీ జరిమానాలు తప్పవని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది.ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం వెబ్‌సైట్లపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ఉక్కుపాదం మోపింది. జనవరి 16వ తేదీన (శుక్రవారం) ఒక్కరోజే దేశవ్యాప్తంగా 242 చట్టవిరుద్ధమైన వెబ్‌సైట్లను బ్లాక్ చేసినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దేశ యువతను ఈ చెడు వ్యసనాల నుంచి కాపాడటమే లక్ష్యంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా బ్లాక్ చేసిన 242 సైట్లతో కలిపి.. ఇప్పటివరకు దేశంలో మొత్తం 7,800 కంటే ఎక్కువ బెట్టింగ్, జూదపు ప్లాట్‌ఫామ్‌లను నిలిపివేశారు. గత ఏడాది తీసుకొచ్చిన కొత్త చట్టం తర్వాత ఈ చర్యలు మరింత వేగవంతం అయ్యాయిఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని క్రమబద్ధీకరించడానికి కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ 2025 ను అమలులోకి తెచ్చింది. ఈ కొత్త చట్టం 2025 అక్టోబర్ 1వ తేదీ నుంచి అధికారికంగా అమల్లోకి వచ్చింది. డబ్బుతో కూడిన అన్ని రకాల ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ సైట్లపై ఈ చట్టం పూర్తిగా నిషేధం విధిస్తుంది. ఇందులో నైపుణ్యంతో కూడిన ఆటలైనా లేదా అదృష్టంపై ఆధారపడే ఆటలైనా నగదు ప్రమేయం ఉంటే అవి చట్టవిరుద్ధమేనని కేంద్రం తేల్చి చెప్పింది. ఈ చట్టం ప్రకారం చట్టవిరుద్ధమైన గేమ్స్ నిర్వహించే వారికి 3 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ. 1 కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.ఈ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం గేమింగ్ సేవలను అందించే సంస్థలు.. బెట్టింగ్ సైట్లను ప్రచారం చేసే ప్రకటనదారులు, ప్రమోటర్లు.. ఆ ప్లాట్‌ఫామ్‌లకు ఆర్థిక సహకారం అందించే వారిపై ప్రధానంగా చర్యలు తీసుకుంటుంది. ఈ ఆటలు ఆడే ప్లేయర్స్‌పై ప్రస్తుతానికి ఎలాంటి జరిమానాలు విధించబడవని.. కేవలం నిర్వాహకులపైనే చర్యలు ఉంటాయని తెలుస్తోంది.


# గంటాకు క్యాబినెట్ హోదా...

విశాఖపట్టణం, జనవరి 17, ఉత్తరాంధ్రలో ఆయనో పవర్ ఫుల్ లీడర్. ఎమ్మెల్యేగా గెలిచినా, పార్టీ పవర్‌లో ఉన్నా సరే ఆయనకు అత్యంత ఇష్టమైన పదవి మాత్రం దక్కలేదు. బుగ్గకారు యోగం కోసం 18 నెలలుగా ఊగిసలాటలో ఉన్న ఆయనకు ఎట్టకేలకు లక్కీ ఛాన్స్ దక్కబోతోందట. అత్యంత కీలకమైన పదవి ఆయన తలుపు తట్టబోతోందట. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఆయనకు ఇండికేషన్ ఇచ్చారట. ఇంతకు ఎవరా నేత? ఆయన ఆశిస్తున్న పదవేంటి? ఆ లీడర్‌కు దక్కే పోస్ట్ ఏంటి?మంత్రి పదవి కోసం వెయిటింగ్‌లో ఉన్న మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు..త్వరలోనే గుడ్ న్యూస్ రాబోతోందట. గతంలో రెండుసార్లు మంత్రిగా పనిచేసి ఓ రేంజ్‌లో హవా నడిపించిన ఆయన..18నెలలుగా తనకు ఇష్టమైన పదవి దక్కకపోవడంతో అన్ హ్యాపీగా ఉన్నారట. కూటమి ప్రభుత్వంలో ఆయనకు ఎదురుచూపులు తప్పడం లేదట. తనకంటే జూనియర్లు, ఒకప్పుడు తాను టికెట్ రికమెండ్ చేస్తే పాలిటిక్స్‌లోకి వచ్చిన వాళ్లు మంత్రి పదవిలో ఉంటే..తాను మాత్రం ఓ ఎమ్మెల్యేగా ఉండిపోవాల్సి వచ్చిందనే అసహనంలో ఉన్నారట. అయితే గంటాకు లక్కీ ఛాన్స్ దక్కబోతోందట.ఆయను అదృష్టం వరించబోతోందని..మంత్రి పదవి కాకపోయినా సరే, దాదాపుగా అదే స్థాయి కలిగిన పదవి దక్కబోతోందని తెలుగు తమ్ముళ్లలో జోరుగా చర్చ సాగుతోంది. ఇంతకీ ఏంటా పదవి అంటే ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ పోస్ట్. ఈ పదవిని సీఎం చంద్రబాబు గంటాకు కట్టబెట్టబోతున్నారని పెద్దఎత్తున ప్రచారం సాగుతోంది. ఈ మధ్యే ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీలను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమలు, పెట్టుబడులు తేవడం, పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధి వికేంద్రీకరణ చేపట్టాలని ప్రభుత్వం టాస్క్‌గా పెట్టుకుంది. ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్ పరిధిలోకి 9 జిల్లాలు వస్తున్నాయి. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, పాడేరు, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, రాజమహేంద్రవరం వరకు విస్తరించారు. 9 జిల్లాల పరిధిలో ఎకనామికి రీజియన్ అథారిటీ చైర్మన్ పదవి చాలా ప్రతిష్టాత్మకమైనదిగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్‌లో భారీగా పరిశ్రమలు వస్తున్నాయి. గూగుల్, రైడన్, బ్రూక్ ఫీల్డ్ డేటా సెంటర్లతో పాటుగా, దిగ్గజ ఐటీ కంపెనీలు, ప్రఖ్యాత స్టార్ హోటల్స్, ఏరో స్పేస్ ప్రాజెక్టులు, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, మిట్టల్ స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్కు, ఎంఎస్ఎంఈ పార్కులు వంటివి వేలాది ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు.ఈ పరిశ్రమలకు అవసరమైన ప్రభుత్వ భూమి చాలా ఉన్నప్పటికీ, ఇంకా రైతుల నుంచి సేకరణ చేయాల్సి వస్తోంది. ఈ ప్రాసెస్‌ను కూల్‌గా డీల్ చేయడం ప్రభుత్వానికి ఛాలెంజ్‌గా మారింది. చాలా గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు విపక్ష వైసీపీ ఆధీనంలో ఉండటంతో గ్రామసభల తీర్మానాలు చేయడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ పనికి స్థానికంగా చాకచక్యంగా పావులు కదిపి..సమస్యలు లేకుండా స్మూత్‌గా భూసేకరణ పూర్తి చేయగల లీడర్ కోసం కూటమి సర్కారు చూస్తోంది. ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్ పరిధిలో అంత సమర్థత ఉన్న నేత గంటా శ్రీనివాసరావు మాత్రమేనని చంద్రబాబు, లోకేశ్ భావిస్తున్నారట. అందుకే ఆయనకు లోపాయి కారీగా ఈ వ్యవహారాలు అప్పగించారట.గంటా శ్రీనివాసరావు నియోజకవర్గం భీమిలిలో..డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలు, ఏరో స్పేస్ రిలేటెడ్ ఇండస్ట్రీస్, స్టార్ హోటల్స్, ఇన్ ఫ్రా ప్రాజెక్టుల పేరుతో లక్షలాది కోట్ల రూపాయలు పెట్టుబడులు రాబోతున్నాయి. వీటి కోసం కొన్ని వేల ఎకరాల భూమి అవసరం. ఇప్పటికే గూగుల్, అదానీ డేటా సెంటర్ కోసం భీమిలిలో 200 ఎకరాల వరకు ప్రభుత్వం భూమిని కేటాయించగా, రైతుల నుంచి భూమి సేకరించాల్సి వచ్చింది. దీంతో సీఎం చంద్రబాబు..ఎమ్మెల్యే గంటాతో మాట్లాడి..భీమిలిలో ల్యాండ్ అక్వైజేషన్‌కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారట. అంతేకాదు ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్ అథారిటీ చైర్మన్ పదవి ఇస్తామని ఆఫర్ కూడా ఇచ్చారట.

దీంతో గంటా తన నియోజకవర్గంలో వైసీపీ వర్గానికి చెందిన నేతలు, రైతలను కూడా ఒప్పించి ప్రభుత్వానికి భూమి అప్పగించేలా చేయడంలో చక్రం తిప్పుతున్నారట.కేవలం భీమిలిలోనే కాదు, విశాఖ, అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా గంటాకు పెద్దఎత్తున అనుచరగణం ఉండటంతో ఆయా ప్రాంతాల సమీకరణల బాధ్యతలు కూడా అప్పగించారంటున్నారు. ఉత్తరాంధ్ర ఎకనామిక్ రీజియన్ పరిధిని హ్యాండిల్ చేయాలని గంటాకు ఇండైరెక్ట్‌గా బాధ్యతలు అప్పగించినట్లు టాక్. దీంతో గంటా తనదైన శైలిలో చక్రం తిప్పుతూ తన సత్తా ఏటో చంద్రబాబు, లోకేశ్‌లకు చూపుతున్నారట.

వచ్చే మార్చిలో గూగుల్ డేటా సెంటర్ భూమి పూజ చేయడానికి వీలుగా గంటా అడ్డంకులు తొలగించడంతో ఇటు గంటా, అటు టీడీపీ అధిష్టానం ఫుల్ హ్యాపీ అంటున్నారు. తన స్థాయికి తగ్గ సరైన పదవి లేకపోయిందని అసంతృప్తిలో ఉన్న గంటాకు మంత్రిగా మాత్రమే పరిమితం కాకుండా, ఏకంగా 9 జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతోనూ సమీక్షలు చేయగల లక్కీ పోస్టు వచ్చినట్లేనని విశాఖ రాజకీయవర్గాల్లో ప్రచారం ఊపందుకుంది. అయితే గంటా కల నెరవేరడానికి ఎంత టైమ్ పడుతుందో చూడాలి.

# 200 మిలియన్లకు పైగా వ్యూస్ తో గ్లోబల్ రికార్డులను బద్దలు కొట్టిన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' చికిరి చికిరి సాంగ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ స్పోర్ట్స్ డ్రామా పెద్ది. బుచ్చి బాబు సనా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫస్ట్ సింగిల్ చికిరి చికిరి తో మ్యూజిక్ ప్రమోషన్స్ అద్భుతంగా ప్రారంభించింది. ఈ ట్రాక్ ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టింది. ఐదు భాషలలో 200 మిలియన్లకు పైగా వ్యూస్ కు చేరుకుంది.

ఒఖీ రెహమాన్ సంగీతం అందించిన ఈ పాట అదిరిపోయే బీట్, ఎనర్జీ, ఫెస్టివల్ వైబ్, రామ్ చరణ్ వైరల్ డ్యాన్స్ తో మెస్మరైజ్ చేసింది.'చికిరి చికిరి' ఇప్పటికే భారీ రిపీట్ వాల్యూను సాధిస్తూ 2 మిలియన్‌కు పైగా లైక్స్‌ను, మ్యూజిక్ ప్లాట్‌ఫాంలలో 60 మిలియన్‌కు పైగా ఆడియో స్ట్రీమ్స్‌ను రాబట్టి చార్ట్‌లను ఏలుతోంది. మ్యూజిక్ లవర్స్, సినిమా అభిమానులు ఈ పాటను మళ్లీ మళ్లీ వింటూ ప్రతి రోజు ప్లేలిస్ట్‌లో తప్పనిసరిగా ఉండే పాటగా మార్చేశారు.

ఈ పాట వైరల్ తుఫాను సోషల్ మీడియాను ముంచెత్తింది. 300ఐ కంటే ఎక్కువ ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ , 870ఐ యూట్యూబ్ షార్ట్స్‌లో నెటిజన్లు ఐకానిక్ హుక్ స్టెప్‌ను రిక్రియేట్ చేస్తున్నారు, ఇది యంగ్ ఆడియన్స్ లో గ్లోబల్ మూమెంట్ గా మారింది.

వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు, సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రి మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించిన ఈ చిత్రంలో జాన్వి కపూర్ హీరోయిన్.

మార్చి 27న పెద్ది గ్రాండ్ పాన్-ఇండియా థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమవుతోంది.

## సుస్థిర రవాణా దిశగా హ్యుందాయ్ గ్రీన్ ఇనిషియేటివ్

పర్యావరణహిత భవిత దిశగా జేఎస్పి హ్యుందాయ్, నూరీ ట్రావెల్స్తో భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్నది. హ్యుందాయ్ ప్రైమ్ ూతౌ, ప్రైమ్ ఊః అఔఉ వాహనాన్ని జూబ్లీహిల్స్ లోని జేఎస్పి హ్యుందాయ్ షోరూం లో తెలంగాణ ' ఏపీ రీజనల్ సేల్స్ హెడ్ అమిత్ కుమార్ సింగ్, మేనేజింగ్ డైరెక్టర్ నబీల్, తదితరులు కలిసి అఔఉ వాహనాన్ని ప్రారంభించారు. అమిత్ కుమార్ మాట్లాడుతూ సీఎజ్ వాహనాలు కాలుష్య నియంత్రణలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించి, పర్యావరణ రహిత సీఎన్జీ వాహనాలను వీనియోగించేందుకు ఈ భాగస్వామ్యం దోహదపడుతుందన్నారు. జేఎస్ పీ హర్యాం మేనేజింగ్ డైరెక్టర్ సుద్వీరెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ బాజీస్టీ ఎ వాహనాలను అందించడం ద్వారా తక్కువ వ్యయంతో, పర్యానర సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

# అభాగ్యనగరం...

## వామ్మో... కాలుష్యం...

హైదరాబాద్, జనవరి 17, సంక్రాంతి పండు గకు సొంతూళ్లకు వెళ్లారు.. హైదరాబాద్ నగరం సగం ఖాళీ అయ్యింది.. రోడ్లపై ట్రా ఫిక్ తగ్గింది.. సిటీ బస్సులు, మెట్రో రైళ్లు సగం ఖాళీగానే కనిపిస్తున్నాయి. అస లే చలికాలం. వాహనాలు వదిలే పొగతో ముక్కులకు మాస్కులు ధరించి, బతుకుజీవుడా అంటూ ఇంటికి చేరే నగరవాసులకు ఈ నాలుగు రోజులు పండగే. పండుగ, పబ్బం లేనిరోజుల్లో అటు వాహనాల రద్దీ, ఇటు కాలుష్యంతో పొగచూరుతున్న నగ రం కూడా త్వరలోనే కాలుష్యంలో ఢిల్లీ స్థాయికి 'ఎదుగుతున్నదా' అనే ప్రశ్న అందరిని వెంటాడుతున్నది. ఢిల్లీలో రియల్ టైమ్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 400 దాటింది. 'ప్రమాదకర' విభాగంలోకి ప్రవేశించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) ప్రకారం ఢిల్లీలో ఏఐక్యూ 411గా న మోదైంది. -ఇది తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగించే స్థాయి కావడం గమ నార్హం. హైదరాబాద్ ఇప్పటికీ ఆ తీవ్రస్థాయికి చేరలేదు గానీ, నగరంలో క్రమంగా దిగజారుతున్న గాలి నాణ్యతను నిర్లక్ష్యం చేయలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే, హైదరాబాద్ కూడా అదే పరిస్థితిని ఎదుర్కొనే ప్రమా దం ఉందని వారు చెబుతున్నారు. హైదరాబాద్‌లో పరిశ్రమలు నగరమంతటా చెల్లాచెదురుగా విస్తరించి ఉన్నాయి. ఇది వ్యవస్థీకృత పరిశ్రమల జోనింగ్ సూత్రాలను ఉల్లంఘిస్తోంది. నగర విస్తరణ సమయంలో శాస్త్రీ య విశ్లేషణలు, పౌర సంప్రదింపులు ఎక్కువగా లేకపోయాయి. ఒకప్పుడు హైదరా బాద్‌లో మూసారాంబాగ్ వంటి చారిత్రక 'బాగ్‌లు', అనేక చెరువులు ఉండేవి. కానీ అవి కనుమరుగవడం గాలి నాణ్యతపై నే రుగా ప్రభావం చూపింది. ప్రజా రవాణా ఇప్పటికీ విశ్వసనీయంగా లేకపోవడం, అం దుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు వ్యక్తిగత వాహనాలపై ఆధారపడాల్సి రావడం మరో ప్రధాన కారణం. 'హైదరాబాద్‌లో ఇప్పుడు ద్విచక్ర, త్రిచక్ర వాహనాల సాంద్రత అత్యధికంగా ఉంది. ఏటా లక్షల సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయి, దీనివల్ల ఉద్గారాలు గణనీయం గా పెరుగుతున్నాయ'ని ఒక పౌరుడు తెలిపారు. ప్రణాళిక లేని పరిశ్రమల అభివృద్ధి, ముఖ్యంగా రసాయన, ఔషధ పరిశ్రమలు, కాలుష్య భారాన్ని మరింత పెంచుతూ హైదరాబాద్ గాలిని రసాయనపరంగా మరింత విషపూరితంగా మారుస్తున్నాయి. కాలుష్యానికి మరో ప్రధాన కారణం హైదరాబాద్‌లో శాస్త్రీయ పట్టణ ఘన వ్యర్థాల నిర్వహణ లేకపోవడమే. 'చెత్తను తరచుగా కాల్చడం లేదా రోడ్ల పక్కన పడేయడం జరుగుతోంది. భారీ చెత్త కొండలు ఏర్పడి, జవహర్‌నగర్ వంటి ప్రాంతాలు డంపింగ్ యార్డులుగా మారా యి. ఇది పౌరులూ, జీహెచ్ఎంసీ రెండింటికీ చెందిన వైఫల్యం' అని ఆయన వివరించారు. అత్యంత కీలకమైన చివరి అంశం పౌర స్ఫూ ర్తి అని ప్రొఫెసర్ రెడ్డి పేర్కొన్నారు. గాలిలో నూ, నీటిలోనూ మైక్రో ప్లాస్టిక్స్ ఉన్నాయని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణను రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ(జీ) తప్పనిసరిగా పేర్కొన్నప్పటికీ, పౌరులు పర్యావరణా న్ని దెబ్బతీసే ఆచారాలను కొనసాగిస్తూనే ఉన్నారని ఆయన విమర్శించారు. స్థిరమైన ప్రణాళికలు అమలు చేయడానికి ప్రత్యేక రాష్ట్ర పర్యావరణ అభివృద్ధి కమిషన్ ఏర్పా టు చేయాలని పిలుపునిచ్చారు. మునిసిపల్ వ్యవస్థపై మరింత బలమైన బాధ్యత నిర్ధారణ అవసరమని డిమాండ్ చేశారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి చెందిన పర్యావరణ శాస్త్రవేత్త శరత్ కుమార్ హైదరాబాద్‌లో కాలుష్యం ఉందని అంగీకరించినప్పటికీ, అది ఢిల్లీ స్థాయికి చేరదని అన్నారు. 'ఏఐక్యూను అర్థం చేసుకోవడంలో చాలాసార్లు గందరగోళం ఏర్పడుతుంది. మనకు 50-100 మంచి స్థాయి, 100-200 సంతృప్తికర స్థాయి. ఢిల్లీ ఏఐక్యూ గణాంకాలు జాతీయ సగటుగా తీసుకోవడం వల్ల అవి తరచూ తప్పుగా అర్థం చేసుకోవాల్సి వస్తుంద'ని ఆయన వివరించారు. హైదరాబాద్‌లో ఏఐక్యూ ప్రాంతానికి, ప్రాంతానికి చాలా తేడా ఉంటుందని, సనత్‌నగర్, జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాల్లో స్థానిక పరిస్థితుల ఆధారంగా మారుతుందని చెప్పారు. వాతావరణ పరిస్థితులు కూడా కొన్నిసార్లు కాలుష్యాన్ని తాత్కాలికంగా పెంచుతాయని తెలిపారు. ఐఐటీ కాన్పూర్‌తో కలిసి దాదాపు రూ.1 కోటి వ్యయంతో నిర్వహించిన సోర్స్ అపోర్షన్‌మెంట్ అధ్యయనం ప్రకారం రోడ్డు ధూళి 27--30 శాతం, వాహనాలు మరో 20--30 శాతం, పరిశ్రమలు సుమారు 15 శాతం కాలుష్యానికి కారణమని వెల్లడైంది. ప్రస్తుతం దాదాపు 500 అనుబంధ పరిశ్రమలను కవర్ చేసే కార్యాచరణ ప్రణాళిక అమల్లో ఉందని ఆయన తెలిపారు. ఇందులో ఆకస్మిక తనిఖీలు, వాహనాల పర్యవేక్షణ, ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహం, చార్జింగ్ మౌలిక వసతుల విస్తరణ, మొక్కల నాట్లు, రియల్‌టైమ్ గాలి నాణ్యత పర్యవేక్షణ వంటి చర్యలు ఉన్నాయి. 'మన అవగాహన, చర్యలే కీలకం. ఉల్లంఘనలను అరికట్టడంలో పౌరుల భాగస్వామ్యం అత్యంత అవసరమ'ని శరత్ కుమార్ అన్నారు. ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కే పురుషోత్తం రెడ్డి ఒక కఠిన హెచ్చరిక జారీ చేస్తూ హైదరాబాద్ నిజంగానే ఢిల్లీ దిశగా కదులుతోందని అన్నారు. ఢిల్లీ భౌగోళిక పరిస్థితులు అక్కడి కాలుష్యాన్ని మరింత తీవ్రం చేస్తున్నాయని ఆయన వివరించారు. హిమాలయాలు, ఉత్తర పర్వత శ్రేణులు గోడలా నిలిచి, గాలిని అడ్డుకుంటాయని, దాంతో ధూళి అక్కడే చిక్కుకుపోతుందని చెప్పారు. అనేక ప్రాంతాల నుంచి వచ్చే ధూళి, థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుకతో కలిసిపోయి, సూక్ష్మ కణాలను పెంచి గాలిని అత్యంత విషపూరితంగా మారుస్తోందని ఆయన అన్నారు. ఢిల్లీ అభివృద్ధిని ప్రణాళిక చేయడంలో పర్యావరణ పరిమితులను పర్యావరణ మంత్రిత్వ శాఖ చాలా ముందే పరిగణనలోకి తీసుకోవాల్సింద'ని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వం అప్పుడప్పుడు మాత్రమే జాతీయ పట్టణీకరణ కమిషన్లను ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు. 'వారు మూడు లేదా నాలుగు సిఫారసులు చేశారు గానీ, ప్రకృతి పరిమితులను ఎప్పుడూ గంభీరంగా పరిగణించలేద' అని ఆయన అన్నారు.

# మూసీ ప్రక్షాళనకు టీడీఆర్

హైదరాబాద్, జనవరి 17, హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణలో ఒక కొత్త అధ్యాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నగరం చుట్టూ ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు, నదుల పరిరక్షణే ధ్యేయంగా రేవంత్ రెడ్డి సర్కారు అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు తీసుకొచ్చిన రూల్స్ వల్ల చెరువుల సంరక్షణతోపాటు ప్రతిష్టాత్మకంగా భావించే మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టులో కదలిక రానుంది. టీడీఆర్‌లో మార్పులు చేర్పులు కేవలం ఆక్రమణ తొలగింపు మాత్రమే కాకుండా భూమిని కోల్పోయే పట్టాదారులకు ఊరట కల్పించేలా ఉన్నాయి.

తెలంగాణ పురపాలక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 16 ద్వారా భవన నిర్మాణ నిబంధనలు -2012లో కీలక సవరణలు చేసింది. సుప్రీంకోర్టు, ఎన్‌జీటీ ఆదేశాలతో జలాశయాల పరిరక్షణకు ఈ నిర్ణయం తీసుకుంది. చెరువుల ఎఫ్టీఎల్, నదుల ఎంఎఫ్ఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న పట్టా భూములను స్వాధీనం చేసుకునే క్రమంలో భూ యజమానులకు భారీగా నగదు పరిహారానికి ప్రత్యామ్నాయంగా టీడీఆర్‌ను ఇవ్వబోతోంది. ఈ సవరణలు కేవలం నోటిఫైడ్ ప్రాజెక్టులకు, అంటే హైడ్రా, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ వంటి సంస్థలు చేపట్టే పనులకు మాత్రమే వర్తిస్తాయి. ఇది తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని 300 డివిజన్ల వరకు అంటే ఔటర్ రింగ్ రోడ్డు వరకు అమలులోకి రానుంది. గతంలో ఉన్న టీడీఆర్ నిబంధనలను ప్రభుత్వం మరింత వెసులుబాటు కల్పించింది. స్వచ్ఛందంగా భూమిని అప్పగించే వారికి ప్రోత్సాహకాలు పెంచింది. ఇప్పుడు విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం పరిహారం మార్చింది. చెరువుల పూర్తి స్థాయి ఈుఒ, ఓఈఒ పరిధిలో ఉన్న భూములకు, ఆ యజమాని వదులుకున్న నిర్మిత విస్తీర్ణానికి ఏకంగా 200 శాతం టీడీఆర్ మంజూరు చేస్తారు. చెరువులు లేదా నదుల బఫర్ జోన్‌లలో ఉన్న భూములను అప్పగిస్తే 300 శాతం టీడీఆర్ లభిస్తుంది. జవనరుల అభివృద్ధి, రహదారి విస్తరణ లేదా బఫర్ జోన్ వెలుపలి భూములను ప్రభుత్వం సేకరించాల్సి వస్తే ఏకంగా 400 శాతం టీడీఆర్ ఇవ్వనున్నారు. ప్రైవేటు భూముల్లో నాలా విస్తరణ చేపడితే, రోడ్డు విస్తరణకు ఇచ్చే విధంగా 400 శాతం టీడీఆర్ వర్తింపజేస్తారు. దీని వల్ల నిర్వాసితులు ప్రభుత్వం నుంచి నగదు కోసం ఎదురు చూడాల్సిన పని లేదు. టీడీఆర్ సర్టిఫికెట్ల ద్వారా మార్కెట్‌లో మంచి లాభం పొందే ఛాన్స్ ఉంది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు 10వేల కోట్లకుపైగా విలువైన టీడీఆర్ సర్టిఫికెట్లు జారీ అయ్యాయి. దీని వల్ల మార్కెట్‌లో వాటి సరఫరా పెరిగింది. దీంతో డిమాండ్ పడిపోయింది. దీని వల్ల భూ యజమానులు టీడీఆర్ తీసుకోవడానికి అంగీకరించడం లేదు. కేవలం నగదు రూపంలోనే పరిహారం అడుగుతున్నారు. అందుకే రూల్స్ మార్చిన ప్రభుత్వం ఈ ఇబ్బందిని అధిగమించాలని చూస్తోంది. అందుకే బిల్డర్స్‌కు కొన్ని రూల్స్ పెట్టింది. హైదరాబాద్‌లో పది అంతస్తులకు మించిన భవనాలు నిర్మిస్తే టీడీఆర్ వినియోగించుకోవాలి. అంటే 11 అంతస్తు నుంచి నిర్మించే ప్రతి ఫ్లోర్‌కు చదరపు అడుగు విస్తీర్ణంలో పది శాతానకకి సమానమైన టీడీఆర్ కచ్చితంగా కొనుగోలు చేయాలి. ఈ రూల్ వల్ల మార్కెట్‌లో టీడీఆర్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది. టీడీఆర్‌లు చెల్లుబాటు అవుతాయని ప్రజలకు మేలు జరుగుతుందని అంచనా వేస్తున్నారు. టీడీఆర్ జారీ ప్రక్రియలో ఎటువంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ కఠినమైన రూల్స్ పెట్టింది. టీడీఆర్ ఇచ్చే ముందు ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారుల నుంచి తప్పనిసరిగా క్లియరెన్స్ తీసుకోవాలి. భూ యజమాని అందుబాటులో లేకపోయినా లేదా టైటిల్ వివాదాలు ఉన్నా ఆ టీడీఆర్‌ను టీడీఆర్ బ్యాంకులో జమ చేస్తారు.

వివాదం పరిష్కారమైన తర్వాత అసలు ఓనర్‌కు అప్పగిస్తారు. ఒక ఎకరం కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న భూములకు టీడీఆర్ ఇవ్వాలంటే ముందస్తుగా రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. భూమిని ఉచితంగా ప్రభుత్వానికి అప్పగించే సంస్థలకు మరిన్ని ఆఫర్లు ప్రకటించింది ప్రభుత్వం. వారు తమ ప్రాజెక్టులో సెట్ బ్యాక్‌ల సడలింపు ఉంటుంది. అదనపు అంతస్తుల నిర్మాణం, అదనపు నిర్మిత విస్తీర్ణంలో వెసులుబాటు పొందవచ్చు. ఏ నిబంధన అయినా సరే ఫైర్, ఎయిర్‌పోర్టు అథారిటీ రూల్స్‌కు అనుగుణంగానే ఉంటుంది.

# వ్యూహాత్మక మౌనమే పరిష్కారమా

హైదరాబాద్, జనవరి 17, ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తప్పులు జరగడం సహజం, ప్రజలు క్షమించడానికి సమయం పడుతుంది. తర్వాతి ఎన్నికల్లో ప్రజలే భవిష్యత్‌ను నిర్ణయిస్తారు. కానీ పదేళ్ల అధికారంతో తెలంగాణ చాంపియన్‌లుగా ప్రచారం చేసుకున్న బీఆర్ఎస్‌ను 2023 ఎన్నికల్లో ప్రజలు ఓడించారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది. రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత లేదు. హామీలు అమలు చేయకపోయినా విపక్షాల నుంచి తప్ప ప్రజల నుంచి విమర్శలు రావడం లేదు. ఇక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అయితే రేవంత్ సర్కార్‌ను నిత్యం టార్గెట్ చేస్తున్నారు. దీంతో విశ్లేషకులు నేతలకు ఓపిక ఉండాలని సూచిస్తున్నారుకేటీఆర్ ప్రతీ మాట సామాన్యుడి మనసులో కౌంటర్‌గా మారుతోంది. ఇది తన మాటల విలువను తగ్గిస్తూ, పార్టీకి నష్టం కలిగిస్తోంది. రేవంత్‌పై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ కేటీఆర్ స్వయం పార్టీ బలోపేతానికి అడ్డంకిగా మారుతున్నారు. గత అధికార కాలంలోని తప్పులు గుర్తుంచుకోకుండా విమర్శిస్తుండడంతో ప్రజలు పెద్దగా కనెక్ట్ కావడం లేదు. తాజా పార్టీ మార్పులపై కేటీఆర్ వ్యాఖ్యలు గతాన్ని గుర్తు చేస్తున్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉంటూ ప్రతిపక్షాలను అణచివేసి, తెలంగాణ పోరాటకారులను దూరం చేసి, కొత్తలకు పదవులు పంచారు. ఇప్పుడు కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి వంటి ఎమ్మెల్యేలపై ఆరోపణలు చేస్తున్నారు. స్పీకర్ ఆధారాలు లేవని ప్రకటించినా, కేటీఆర్ సోషల్ మీడియాలో రాజ్యాంగ విలువలను ప్రశ్నిస్తున్నారు. అప్పటి ఫిరాయింపులు 'బంగారు తెలంగాణ' పేరుతో జరిగాయని ప్రజలు మరువలేదు కేటీఆర్. ప్రస్తత పరిణామాల్లో మౌనం చాలా మంచిది. ప్రజలకు ఆలోచనకు సమయం ఇవ్వాలి. గత తప్పులకు పశ్చాత్తాపం చెంది, భవిష్యత్తులో అవి జరగకుండా హామీ ఇవ్వాలి. పడిగట్టు మాటలు, నాన్ స్టాప్ విమర్శలు ప్రజల మద్దతు ఆకర్షించవు. కేటీఆర్ దీన్ని గుర్తించి వ్యూహం మార్చితే పార్టీకి లాభం. అధికారంలో ఉంటూ అందరినీ 'గులాబీ కారు'లో ఎక్కించిన గతం ప్రజల మనసుల్లో ఉంది. ఇప్పుడు విమర్శలు చేసినా, స్వీయ పరిశీలన లేకపోవడం వల్ల ప్రజలు దూరమవుతున్నారు. తగిన సమయం కోసం వేచి ఉండి.. ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన తర్వాత స్పందిస్తే ప్రజల మద్దతు లభిస్తుంది.

# తెలంగాణలో కుల రాజకీయాలు సాధ్యమేనా

కరీంనగర్, జనవరి 17, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రెండు పడవలపై కాళ్లు పెట్టకూడదు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి తో అధికారంలోకి వచ్చిన పవన్ కల్యాణ్ తెలంగాణలోనూ పార్టీని విస్తరించాలని భావిస్తున్నట్లు కనపడుతుంది. ఇటీవల కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం పర్యటనలో భాగంగా ఒక రిసార్ట్ లో తెలంగాణ జనసేన నేతలు, కార్యకర్తలతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. అయితే పవన్ కల్యాణ్ ను అభిమానించే వారు తెలంగాణలో లేరని కాదు. అది సినిమా హీరోగానే అభిమానించేవాళ్లు. అంతే తప్ప రాజకీయంగా ఆయనను ఓన్ చేసుకునే వారు దాదాపుగా లేరనే చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు, తెలంగాణ పాలిటిక్స్ కు చాలా తేడా ఉంది. ఇక్కడ కుల రాజకీయాలు అస్సలు పనిచేయవు. అలాగే సెంటిమెంట్ బాగా పనిచేస్తుంది. గతంలో జరిగిన అనేక ఎన్నికలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. అందుకే వైసీపీ తెలంగాణలో దుకాణం మూసేసింది. తన పార్టీని ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే పరిమితం చేసింది. అసలు జగన్ తెలంగాణ రాజకీయాల్లో వేలు కూడా పెట్టడం లేదు. ఇక కూటమిలో తన మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ కూడా దాదాపు అదే బాటలో పయనిస్తుంది. తెలంగాణలో టీడీపీ ఇంతవరకూ రాష్ట్ర కమిటీని కూడా ఏర్పాటు చేయలేదు. జగన్, చంద్రబాబును చూసినట్లుగానే పవన్ కల్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ వాసిగానే తెలంగాణ ప్రజలు చూస్తారు. అంతే తప్ప తండోపతండాలుగా వచ్చి ఓట్లు గుమ్మరించే సీన్ మాత్రం లేదనే చెప్పాలి. అందుకే ఆంధ్రప్రదేశ్ లో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకుంటే మంచిది.

పార్టీ పెట్టి ఇన్నేళ్లయినా ఆంధ్రప్రదేశ్ లోని అన్ని నియోజకవర్గాల్లో జనసేన లేదు. ఇది వాస్తవం. అలాంటిది తెలంగాణలో రాజకీయం చేసి చేతులు కాల్చుకోవడం తప్ప మిగిలేది ఏమీ ఉండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. బహుశ బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ ఇక్కడ పెద్దగా రాజకీయంగా ఒరిగేది లేదు. వచ్చేది లేదు. అందుకే ముందు ఆంధ్రప్రదేశ్ లో పార్టీపై ఫోకస్ పెట్టి వచ్చే ఎన్నికల్లో మరిన్ని సీట్లు గెలిచి ముఖ్యమంత్రి పదవికి దగ్గర దారి ఏర్పరుచుకుంటే మంచిదన్న సూచనలు పవన్ కల్యాణ్ కు కొందరు సోషల్ మీడియా వేదికగా చెబుతున్నారు. మరి పవన్ చెవికి ఈ మాటలు ఎక్కుతాయో? లేదో? చూడాలి.

# భూభారతిలోనూ...అవే లోపాలు

హైదరాబాద్, జనవరి 17, బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ఒక ప్రధాన కారణమైన ధరణి పోర్టల్‌లోని లోపాలను సరిదిద్ది, పారదర్శకమైన భూ రికార్డుల నిర్వహణ కోసం ప్రస్తుత ప్రభుత్వం భూభారతి ని ఎంతో ఆర్భాటంగా తీసుకువచ్చింది. అయితే, ఆచరణలో ఈ కొత్త వ్యవస్థ కూడా పాత రోగాలనే ప్రదర్శిస్తుండటం ఇప్పుడు రైతాంగాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవల జనగామ, యాదాద్రి జిల్లాల్లో వెలుగుచూసిన చలాన్ల కుంభకోణం ఈ వ్యవస్థలోని సాంకేతిక లొసుగులను బట్టబయలు చేసింది. పేరు మార్చారు కానీ, అక్రమార్కులు చొరబడే మార్గాలను మాత్రం మూసివేయలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. భూభారతి వెబ్‌సైట్‌లో ఎడిట్ ఆప్షన్లను వాడుకుని నిందితులు ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల గండి కొడుతున్నారు. కేవలం సాఫ్ట్‌వేర్ కోడింగ్‌లో ఉన్న లోపాల వల్ల అక్రమార్కులు చలాన్ల విలువను మార్చి, ప్రభుత్వానికి తక్కువ డబ్బు చెల్లిస్తూ రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సింది పోయి, సమస్య బయటపడినప్పుడు మాత్రమే స్పందిస్తూ అండర్ ప్లే చేస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. లోపాలను ఆదిలోనే గుర్తించి అరికట్టడంలో ఐటీ విభాగం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. భూముల మార్పిడి, వారసత్వ సంక్రమణ, పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పుల సవరణ వంటి అంశాల్లో భూభారతి ఇంకా వేగం పుంజుకోలేదు. స్లాట్ బుకింగ్ దొరకకపోవడం, డాక్యుమెంట్లు అప్‌లోడ్ కాకపోవడం వంటి సాంకేతిక సమస్యలతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ధరణిలో ఉన్న సమస్యలే ఇక్కడా కొనసాగుతున్నాయి, మాకు ఒరిగిందేమిటి అని రైతులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లోపించడం వల్ల మధ్యవర్తులు మళ్లీ రంగప్రవేశం చేసి రైతులను నిలువునా దోచుకుంటున్నారు. గత ఎన్నికల్లో ధరణిపై ఉన్న ప్రజా వ్యతిరేకతను బీఆర్ఎస్ ప్రభుత్వం తక్కువ అంచనా వేసి భారీ మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు అదే బాటలో భూభారతి వల్ల వచ్చే ఫిర్యాదులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భూమి అనేది సగటు మనిషికి అత్యంత సెంటిమెంట్ , ఆర్థిక మూలాధారం. అక్కడ చిన్న తప్పు జరిగినా అది పాలనపై తీవ్ర వ్యతిరేకతకు దారి తీస్తుంది. భూభారతి పట్ల పెరుగుతున్న అసంతృప్తిని ప్రభుత్వం సకాలంలో గుర్తించకపోతే, అది రాబోయే ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వానికి చేదు అనుభవాలను మిగిల్చే అవకాశం ఉంది. అసలు ఇలాంటి స్కాములు ఎందుకు జరుగుతున్నాయి? వ్యవస్థలో పారదర్శకత ఎక్కడ లోపిస్తోంది? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. కేవలం ఒక పోర్టల్‌ను మార్చి మరొకటి తీసుకురావడం వల్ల ప్రయోజనం ఉండదు. అది పటిష్టమైన భద్రతతో, సామాన్యుడికి అర్థమయ్యేలా ఉండాలి. అధికారులు, ఐటీ నిపుణులు నిరంతరం పర్యవేక్షించని పక్షంలో ఏ వ్యవస్థ అయినా అక్రమార్కులకు అడ్డాగా మారుతుందన్న ఆందోళన కనిపిస్తోంది.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో కొత్త రూల్

హైదరాబాద్, జనవరి 17 హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్, పట్టణ అభివృద్ధిని ప్రభావితం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 10 అంతస్తులు దాటి నిర్మించే భవనాలకు టీడీఆర్ కొనుగోలు తప్పనిసరి చేసింది. చెరువులు, నదుల పరిరక్షణకు భూసేకరణను వేగవంతం చేసేందుకు ఆకర్షణీయమైన టీడీఆర్ ప్యాకేజీని ప్రకటించింది. హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని, పట్టణ అభివృద్ధిని ప్రభావితం చేసేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని చెరువులు, నదుల పరిరక్షణతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం భూసేకరణను వేగవంతం చేసేందుకు 'టీడీఆర్' నిబంధనలను సవరిస్తూ పురపాలక శాఖ జీవో నం.16ను విడుదల చేసింది. ఈ కొత్త ఉత్తర్వులు ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించిన తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని 300 డివిజన్లకు వర్తిస్తాయి. కొత్త నిబంధనల ప్రకారం.. నగరంలో 10 అంతస్తులు దాటి నిర్మించే ప్రతి భవనానికి టీడీఆర్ కొనుగోలు తప్పనిసరి చేశారు. 11వ అంతస్తు నుంచి పై అంతస్తుల వరకు మొత్తం నిర్మాణ విస్తీర్ణంలో 10 శాతానికి సమానమైన టీడీఆర్ సర్టిఫికెట్లను బిల్డర్లు సమర్పించాల్సి ఉంటుంది. దీనివల్ల మార్కెట్‌లో నిల్వ ఉన్న టీడీఆర్ బాండ్లకు విపరీతమైన డిమాండ్ పెరుగుతుంది. ఒకవేళ బిల్డర్లు తమ భూమిని ప్రభుత్వానికి ఉచితంగా అప్పగిస్తే.. వారికి సెట్‌బ్యాక్, భవన ఎత్తు నిబంధనలలో ప్రత్యేక సడలింపులు కూడా కల్పిస్తారు. చెరువులు, నదుల సమీపంలోని పట్టా భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ఆకర్షణీయమైన ప్యాకేజీని ప్రకటించింది. ఎఫ్‌టీఎల్ పూర్తిస్థాయి నీటి మట్టం పరిధిలోని భూములకు 200 శాతం టీడీఆర్, చెరువుల బఫర్ జోన్లలోని భూములకు 300 శాతం టీడీఆర్, బఫర్ వెలుపలి భూములు అభివృద్ధి కోసం సేకరిస్తే ఏకంగా 400 శాతం టీడీఆర్ ఇవ్వాలని నిర్ణయించారు. అయితే, భూసేకరణ విస్తీర్ణం ఒక ఎకరా కంటే ఎక్కువగా ఉంటే ఆ దరఖాస్తును ప్రభుత్వం నేరుగా పరిశీలిస్తుంది. మూసీ నది పరీవాహక ప్రాంతం, చెరువుల సుందరీకరణకు భూ యజమానుల నుంచి ఎదురవుతున్న అడ్డంకులను తొలగించడానికి ఈ నిర్ణయం దోహదపడనుంది. గతంలో జారీ చేసిన సుమారు రూ. 10 వేల కోట్ల విలువైన టీడీఆర్ సర్టిఫికెట్లు మార్కెట్‌లో పేరుకుపోయి, వాటి విలువ పడిపోయింది. ఫలితంగా యజమానులు భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తూ నగదు పరిహారం కోరుతున్నారు. ఇప్పుడు పెద్ద భవనాల నిర్మాణానికి టీడీఆర్ తప్పనిసరి చేయడం వల్ల, బిల్డర్లు వీటిని కొనుగోలు చేయక తప్పదు. దీనివల్ల మార్కెట్‌లో టీడీఆర్ ధర పెరగడంతో పాటు, ప్రభుత్వంపై నగదు పరిహారం భారం తగ్గుతుంది. తద్వారా నిధుల కొరతతో ఆగిపోయిన రోడ్ల విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు వేగవంతం కానున్నాయి.

# "భూమి నాయక్" మొదటి పుట్టిరోజు

## హాజరయిన కేటీఆర్



హైదరాబాద్ తెలంగాణ భవన్ లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లగచర్ల బాధితురాలు జ్యోతి కుమార్తె "భూమి నాయక్" మొదటి పుట్టిరోజు జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. లగచర్ల భూపోరాటం సమయంలో జన్మించిన ఈ చిన్నారికి గత ఏడాది "భూమి నాయక్" అని కేటీఆర్ నామకరణం చేసారు. లగచర్ల వాస్తవ్యురాలు జ్యోతి నిండు గర్భిణిగా ఉండి తమ భూముల కోసం పోరాటం చేసారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కండిషన్స్ అప్లై... సాయంతో అక్రమాలకు చెక్

ఖమ్మం, హైదరాబాద, జనవరం 17, పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇళ్లు పథకం' అమలు చేస్తోంది. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు కూడా ఈ పథకానికి అర్హులే. నియోజకవర్గానికి 3,500 చొప్పున తొలి విడతలో 4,16,500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. పూరిగుడిసెలు, తాత్కాలిక ఇళ్లలో ఉంటున్నవారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. సొంత స్థలం ఉన్నవారికి తొలి దశలో ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పనుల పురోగతిని అప్‌డేట్ చేస్తుండగా.. ఏఐ సాంకేతికతో అక్రమాలను గుర్తించి, చర్యలు తీసుకుంటున్నారు. సొంతిల్లు నిర్మించుకోవడం అనేది ఎలాంటి వారికైనా ఒక అపురూపమైన కల. మరి పేదలకు సొంతిల్లు నిర్మించుకోవడం అనేది చాలా పెద్ద కల. పేదలకు, గూడు లేనివారికి సొంతింటి కలను నిజం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం 'ఇందిరమ్మ ఇళ్లు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో నిరుపేదలైన, సొంత ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం లేదా ఇంటి స్థలంతో పాటు ఆర్థిక సాయం అందిస్తారు. ఈ పథకం పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియ, దరఖాస్తు స్టేటస్ తెలుసుకునే విధానం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ తదితర వివరాలు..

తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి సహాయం అందించడమే ఇందిరమ్మ ఇళ్లు పథకం ముఖ్య ఉద్దేశ్యం. ఈ పథకం ద్వారా కింది విధంగా లబ్ధి చేకూరుస్తారు..

1) ఆర్థిక సహాయం: సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తారు.

2) స్థలం + ఆర్థిక సహాయం: సొంత స్థలం లేని వారికి ఇంటి స్థలం కేటాయించడంతో పాటు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తారు.

3) ఎస్సీ, ఎస్టీలకు అదనపు సహాయం: ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రూ. 5 లక్షలతో పాటు అదనంగా రూ. 1 లక్ష (మొత్తం రూ. 6 లక్షలు) ఆర్థిక సహాయం అందిస్తారు.ఇంటి నిర్మాణం వివిధ దశల్లో ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఉదాహరణకు.. పునాది పూర్తయిన తర్వాత రూ. 1 లక్ష, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. 1.25 లక్షలు, స్లాబ్ నిర్మాణ సమయంలో రూ. 1.75 లక్షలు అందిస్తారు.రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తొలి దశలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 22,000 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.

ఇందిరమ్మ ఇళ్లు పథకానికి ఎవరు అర్హులు?

దరఖాస్తుదారుడు తెలంగాణ రాష్ట్రానికి చెందిన పర్మినెంట్ నివాసి అయి ఉండాలి.

దారిద్ర్యరేఖకు) దిగువన ఉన్న కుటుంబాలు, లేదా ఆర్థికంగా వెనుకబడిన వర్గా ప్రజలు అర్హులు.

దళితులు, గిరిజనులు, మైనారిటీలు, ఇతర బలహీన వర్గాల వారికి ప్రాధాన్యం ఇస్తారు.

దరఖాస్తుదారుడికి లేదా అతడి కుటుంబానికి సొంత పక్కా ఇల్లు ఉండకూడదు.

గుడిసెలు, తాత్కాలిక ఇళ్లలో నివసించే వారికి ప్రాధాన్యం ఇస్తారు.

దరఖాస్తుదారుడు గతంలో ఏ ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధి పొంది ఉండకూడదు (ముఖ్యంగా 1995 తర్వాత).

రేషన్ కార్డు ఆధారంగా లబ్ధిదారుడిని ఎంపిక చేస్తారు.

కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2 లక్షల కంటే తక్కువగా ఉండాలి.

ఒంటరి మహిళలు, వితంతువులు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇందిరమ్మ ఇళ్లు అధికారిక వెబ్‌సైట్: ష్టబిబిజూబ://తినిటతితీజీఎఎజీతినిటశ్రీబీ.బివశ్రీజీనిణజీనిజీ.ఱనీల.తిని/

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోనివారు.. కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందిరమ్మ ఇళ్లు పథకం నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోచ్చునని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. గ్రామ పంచాయతీలు లేదా వార్డు కార్యాలయాలు లేదా మండల కార్యాలయాల నుంచి ప్రజా పాలన దరఖాస్తు పత్రాలను పొందవచ్చు. ఈ దరఖాస్తు ఫారమ్‌లను జాగ్రత్తగా నింపి, అవసరమైన పత్రాలను జతచేసి ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో సమర్పించాలి.ఇందిరమ్మ ఇళ్లు పథకానికి దరఖాస్తులను 'ప్రజా పాలన' కార్యక్రమం ద్వారా స్వీకరించారు. 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. ఇళ్ల కోసం మొత్తం 77.18 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 36.03 లక్షల (46.7 శాతం) మంది మాత్రమే అర్హులని గుర్తించారు. మిగతా 41.15 లక్షల (53.3 శాతం) మందిని అనర్హులుగా తేల్చారు. అనర్హులందరూ దారిద్ర్యరేఖ (బీపీఎల్)కు ఎగువన ఉన్నవారేనని అధికారులు నిర్ధారించారు.మొత్తం దరఖాస్తుదారుల వివరాలను తెలంగాణ గృహ నిర్మాణ శాఖ ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలుగా సిద్ధం చేసింది. దీని ప్రకారమే ప్రతి ఆర్థిక సంవత్సరం నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున.. రాష్ట్రవ్యాప్తంగా ఏటా గరిష్ఠంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఇళ్ల దరఖాస్తుల వివరాలను ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేశారు. యాప్‌లో పొందుపరిచిన మార్గదర్శకాల ప్రకారం క్షేత్ర స్థాయిలో సిబ్బంది అన్ని కోణాల్లో సర్వేలు నిర్వహించారు. దీంతో పాటు ప్రభుత్వం నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా తీసుకున్న వివరాలను కూడా పరిశీలించి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు. దరఖాస్తుదారులను ఎల్-1, ఎల్-2, ఎల్-3గా విభజించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రస్తుతం ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ అందుబాటులో లేదు. భవిష్యత్తులో ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించవచ్చు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం దరఖాస్తుకు అవసరమైన పత్రాలు ఏంటి?

ఆధార్ కార్డు

రేషన్ కార్డు / ఆహార భద్రతా కార్డు

కుటుంబ ఆదాయ ధ వీకరణ పత్రం

నివాస ధృవీకరణ పత్రం

కుల ధృవీకరణ పత్రం (అవసరమైతే)

మైనారిటీ ధృవీకరణ పత్రం (అవసరమైతే)

బ్యాంకు ఖాతా వివరాలు (బ్యాంకు పాస్‌బుక్ జీరాక్స్)

భూమి యాజమాన్య పత్రాలు (సొంత స్థలం ఉన్నవారికి)

దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటోలబ్ధిదారులను గుర్తించేందుకు ఇందిరమ్మ కమిటీలను నియమించారు. గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఇందిరమ్మ కమిటీలు ప్రధాన పాత్ర పోషించాయి. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించినట్లు తేలితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు పలు విడతలుగా పరిశీలించి అర్హులను గుర్తిస్తున్నారు.ఎంపికలో అతిపేదలు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు ప్రాధాన్యం ఇస్తారు. పూరిగుడిసెలు లేదా పెంకుటిళ్ళలో నివసిస్తున్న వారికి తొలి దశలో ఇళ్లను నిర్మించి ఇస్తారు. గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాలను గుర్తిస్తారు. తుది జాబితాను గ్రామసభలో ప్రదర్శించి, అభ్యంతరాలను స్వీకరిస్తారు. నియోజకవర్గాల వారీగా కలెక్టర్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షిస్తారు.ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు యాప్ తీసుకొచ్చింది. ఈ మొబైల్ యాప్‌ల ద్వారా దరఖాస్తుల పరిశీలన జరుగుతోంది. అధికారులు దరఖాస్తుదారుల వద్దకు వెళ్లి ఫోటోలు తీసుకుని, వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్నారు. సొంత స్థలం ఉన్న వారిని అదే స్థలం దగ్గర ఉంచి, జియో ట్యాగింగ్ ద్వారా ఫోటో తీస్తున్నారు.పార్టీలకు అతీతంగా, ఎలాంటి సిఫారసులకు తావులేకుండా, నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రయోజనం చేకూరాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో గ్రామాలు, పట్టణాల వారీగా ఎక్కడెక్కడ ఎన్ని కేటాయించాలనే దానిపై అధికారులు దృష్టి సారించారు. మొత్తం 3,500 ఇళ్లలో గ్రామాలు, పట్టణాల వారీగా మంజూరు చేసిన వాటి వివరాలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి సమర్పిస్తే, ఆయన ఆమోదం తెలుపుతారు. అనంతరం ఎన్ని మంజూరయ్యాయో మళ్లీ గ్రామసభల్లో ప్రదర్శిస్తారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, బిల్లుల మంజూరులో ఏఐ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. ఇందిరమ్మ యాప్‌లో తప్పుడు సమాచారం నమోదు చేస్తే, సులభంగా గుర్తిస్తోంది. ఇందిరమ్మ యాప్‌లో గుంతలు, పునాది, పిల్లర్లు, స్లాబు, గోడలు, ఇంటి స్వరూపం లాంటి ఫొటోలను సిబ్బంది అప్‌లోడ్ చేశారు. దరఖాస్తుదారులకు సంబంధించిన సమగ్ర సమాచారం రికార్డై ఉంటుంది. పనుల పురోగతిపై యాప్‌లో వివరాలు నమోదు కాగానే, లబ్ధిదారుడి వివరాల ఆధారంగా ఏఐ వాటిని పరిశీలిస్తుంది. ఉండాల్సిన దానికంటే భిన్నంగా కనిపిస్తే వెంటనే గుర్తిస్తుంది. దీని ఆధారంగా అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి, అక్రమాలు తేలితే చర్యలు తీసుకుంటారు.ఇళ్ల పునాది నిర్మాణాలు పూర్తి కాకున్నా, తప్పుడు ఫోటోలను అప్‌లోడ్ చేసి డబ్బులు విత్‌డ్రా చేసుకునేందుకు చేసే ప్రయత్నాలను ఏఐ సాంకేతికతతో గుర్తించి చర్యలు తీసుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో 18 ఇళ్ల నిర్మాణాల పునాదులు పూర్తయ్యాయంటూ బిల్లుల కోసం ఆన్‌లైన్‌లో వివరాలు, ఫోటోలు నమోదు చేయగా.. తేడా ఉన్నట్లు ఏఐ గుర్తించడంతో అధికారులు పరిశీలించి, బిల్ కలెక్టర్‌ను విధుల నుంచి తొలగించారు.

యాప్‌లో ఏఐ సాయంతో గుర్తించే అంశాలు:

లబ్ధిదారుల ముఖకవళికలు

ఇల్లు నిర్మించాల్సిన స్థలం అక్షాంశ, రేఖాంశాలు

ఇంటి స్వరూపం (ఆర్‌సీసీ/ ఏసీ షీట్/ తాటాకులు/ ప్లాస్టిక్ షీట్ రూఫ్)

ఇంటి నిర్మాణ దశల ఫొటోలు

లబ్ధిదారుడి వివరాలు

ఇందిరమ్మ ఇళ్లు స్కీమ్ 2025

యాప్ సర్వేలో ఇందిరమ్మ ఇంటికి అర్హులేనని తేలినప్పటికీ.. సమగ్ర కుటుంబ సర్వేలో ఆదాయ పన్ను చెల్లిస్తున్నట్లు, ఇతర ప్రాంతంలో ఇల్లు, కారు ఉన్నట్లు తేలితే, అలాంటివారిని అనర్హులుగా గుర్తించి దరఖాస్తులను పక్కన పెట్టేస్తున్నారు. పూర్తి వడపోత తర్వాత జూన్ 18న అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నారు. జూన్ 21 నుంచి గ్రామసభలు ఏర్పాటు చేసి ఈ జాబితాలను ప్రదర్శిస్తారు. అభ్యంతరాలను పరిశీలించి, తుది జాబితాను సిద్ధం చేస్తారు. జూన్ 26వ తేదీ లోపు ఈ ప్రక్రియ పూర్తికానుంది.

దరఖాస్తు స్టేటస్ ఎలా తెలుసుకోవాలి?

తెలంగాణ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రభుత్వం అధికారిక వెబ్‌సైట్‌ను (ష్టబిబిజూబ://తినిటతితీజీఎఎజీతినిటశ్రీబీ.బివశ్రీజీనిణజీనిజీ.ఱనీల.తిని/) రూపొందించినప్పటికీ.. ప్రస్తుతం ఇది పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. ఇందిరమ్మ ఇళ్లు పథకం దరఖాస్తు స్థితిని ఆన్‌లైన్‌లో తెలుసుకునేందుకు వివరాలు లేవు. భవిష్యత్తులో ఆధార్ నంబర్/ మొబైల్ నంబర్/ రేషన్ కార్డు నంబర్ సాయంతో అప్లికేషన్ స్థితిని తెలుసుకునే సదుపాయాన్ని కల్పించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల విభజన ఇలా..

ఒ1 (లిస్ట్ 1): సొంత స్థలం ఉండి, పక్కా ఇల్లు లేని వారు. వీరికి మొదటి విడతలో ప్రాధాన్యం ఇస్తారు. సొంత స్థలంలో గుడిసె, పూరిపాక, మట్టిమిద్దెలు, రేకుల ఇళ్లు ఉన్నవారిని కూడా ఈ జాబితాలో చేర్చారు.

ఒ2 (లిస్ట్ 2): సొంత స్థలం లేదా పక్కా ఇల్లు లేని పౌరులు. గుడిసెల్లో, తాత్కాలిక ఇళ్లలో నివాసం ఉంటున్నవారు. వీరికి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి సహాయం అందిస్తారు.

ఒ3 (లిస్ట్ 3): ఇప్పటికే పక్కా ఇల్లు ఉండి, వార్షికాదాయం రూ. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్నవారు. వీరు ఈ పథకానికి అర్హులు కారు.ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఏవైనా సందేహాలను నివృత్తి చేసుకోవడానికి లేదా ఫిర్యాదులు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం 040-29390057 అనే టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ నంబర్‌కు పని దినాల్లో కాల్ చేసి వివరాలను తెలుసుకోవచ్చు.

## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా ఎడ్లబండి పోటీలు

నాతవరం మండలం దారగంగవరంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎడ్లబండి పోటీలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ పోటీలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, ఎస్ఐ వై.తారకేశ్వరరావు, జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి సురేష్, పంచాద హరినాథ్ ముఖ్య అతిథిలుగా హాజరై పోటీలను ప్రారంభించారు.జనసేన నాయకుడు ప్రగడ కృష్ణబాబు నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, యువకులు పాల్గొన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగాయి. ఎడ్లబండ్ల వేగం, రైతుల నైపుణ్యం ప్రేక్షకులను ఉత్సాహపరిచాయి.పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పంచాద వెంకటరావు (రేవళ్ల) రూ.12 వేలు, రెండవ బహుమతి మరిడిమాంబ రూ.10 వేలు, మూడవ బహుమతి పి రవి(ఎం కోటపాడు) రూ.8 వేలు, నాల్గో బహుమతి శ్రీ ఆంజనేయం (రేవళ్ల)రూ.6 వేలు, ఐదవ బహుమతి రాయపు రెడ్డి శ్రీను (చోడవరం)రూ.4 వేలు అందజేశారు. విజేతలను అతిథులు అభినందించారు.ఈ సందర్భంగా రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఒక్కసారిగా... పెరిగిన భక్తజనం

## మెరుపు వేగంతో అప్రమత్తమైన పోలీసులు

## తానే స్వయంగా రంగంలోకి దిగి క్లిష్ట పరిస్థితిని చక్కదిద్దిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్

ములుగు సంక్రాంతి సెలవుల్లో మేడారం వనదేవతల దర్శనానికి భక్తుజనం భారీగా తరలివచ్చారు. సంక్రాంతి సెలవుల సందర్భంగా అంచనాలకు మించి భారీసంఖ్యలో మేడారం వనదేవతలను దర్శనానికి ఒక్కసారిగా భక్తజనం వెల్లువలా తరలివచ్చారు. అంచనాలకు మించి భక్తజనం మేడారం బాట పట్టడంతో, ట్రాఫిక్ తోనూ, దర్శన సమయంలోనూ భక్తులు ఇబ్బంది పడే ప్రమాదాన్ని ముందే పసిగట్టిన ములుగు జిల్లా ఎస్ పి సుధీర్ రాంనాథ్ కేకన్ తానే స్వయంగా రంగంలోకి దిగారు.

భక్తుల రద్దీ నియంత్రణ కోసం యాక్సెస్ కంట్రోల్, క్యూలైన్ నిర్వహణ వంటి చర్యలను సమర్థవంతంగా అమలు చేయడంతో భక్తులు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకున్నారు. మేడారానికి వెళ్లే అన్ని ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ నిర్వహణ కోసం 300 మందికిపైగా పోలీసు సిబ్బందిని మోహరించారు.

సరైన డైవర్షన్ ప్లాన్ అమలు చేయడంతో ఎక్కడా వాహనాల రద్దీ లేకుండా సజావుగా ట్రాఫిక్ కొనసాగింది. ఈ బందోబస్తో మొత్తం 600 మందికిపైగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో ఓఎస్డీ ములుగు శివం ఉపాధ్యాయ, ఏఎస్పీ ఏటూరునాగారం మనన్ బట్, అదనపు ఎస్పీ ఏఆర్ సదానందం, డీఎస్పీ ములుగు రవీందర్, ములుగు, భూపాలపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన ఏసీపీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ గా పగుడాకుల బాలస్వామి



విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ గా పగుడాకుల బాలస్వామి నియమితులయ్యారు. ఇటీవల జరిగిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో స్వామిజీల సమన్వయం కోసం ధర్మాచార్య బాధ్యతలను బాలస్వామికి అప్పగించారు. ఈ సందర్భంగా శనివారం పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని సాధూ సంతులను సమన్వయం చేస్తూ.. ధర్మ రక్షణ కోసం కృషి చేస్తానని చెప్పారు. మఠాలు, పీఠాలు, స్వామిజీల ఆశ్రమాలు, దేవాలయాల కేంద్రంగా హిందుత్వం సజీవంగా ముందుకు సాగేలా పనిచేస్తామన్నారు. కులాల మధ్య అంతరాలను చెరిపి, హిందూ సమాజమంతా ఒకటేనన్న భావన తీసుకువస్తామన్నారు. స్వామిజీల కేంద్రంగా హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడతామన్నారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని సమాజానికి తెలియజేసి, ధర్మ వ్యాప్తి కోసం నిరంతరం పనిచేస్తామని వివరించారు. తెలిసీ తెలియక మతం మారిన వారిని తిరిగి స్వధర్మం లోకి తీసుకువస్తామని చెప్పారు. సాధూసంతుల మార్గదర్శనంలో ధార్మిక సదస్సులు ఏర్పాటు చేసి, హిందూ సమాజాన్ని సంఘటితం చేస్తామన్నారు. దేవాలయాలపై, సాధూసంతులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పోరాటం చేస్తామని బాలస్వామి అన్నారు. హిందుత్వం బలపడితేనే భారతదేశం నిలబడుతుందని.. ప్రతి హిందువు సంఘటితం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు.బౌద్ధ, జైన,సిక్కు తదితర ధర్మాలకు చెందిన వారిని కూడా సమన్వయం చేస్తూ.. ధర్మ కార్యంలో ముందుకు సాగుతామని ఆయన అన్నారు.

## వాషిన్ మెషిన్ పేలుడు.. తప్పిన పెను ప్రమాదం

హైదరాబాద్ యూసుఫ్గూడ పరిధిలో ఉన్న కృష్ణానగర్ లోని శనివారం ఉదయం ఓ ఇంట్లో ఆకస్మికంగా వాషింగ్ మెషిన్ పేలిన ఘటన కలకలం రేపింది. పెను ప్రమాదం తప్పింది. కృష్ణానగర్లోని జైన్ టెంపుల్ సమీపంలో ఉన్న నివాస గృహంలో సాధారణంగా పనిచేస్తున్న వాషింగ్ మెషిన్ రన్నింగ్ లో ఉండగానే ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలింది. పేలుడు ధాటికి వాషింగ్ మెషిన్ తునాతునకలు అయిపోయింది. ఈ ఘటన సమయంలో భారీగా శబ్ధం రావడంతో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు వారంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే వాషింగ్ మెషిన్ దగ్గర ఎవరూ లేకపోవడంతో అదృష్టవశాత్తు ఈ పేలుడులో ఎవరికి కూడా ఎలాంటి గాయాలు కాలేదు. వాషింగ్ మెషిన్ పేలుడుతో ఇంట్లో స్వల్ప ఆస్తి నష్టం సంభవించినప్పటికీ, పెద్ద ప్రమాదం తప్పిందని ఇంటి యజమానులు తెలిపారు. విద్యుత్ లోపం లేదా సాంకేతిక సమస్య కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ సంఘటనతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణ కుంభమేళా మన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర

**-2026 జనవరి 28 నుండి జనవరి 31వరకు జరగనున్న మహా జాతర**
**-దేశములోనే అతి పెద్ద గిరిజన జాతరగా గణతికెక్కిన మేడారం జాతర**
**-అమ్మవార్లను దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుండి హాజరుకానున్న కోటిన్నరకు పైగా భక్తజనం**



భక్తులు సమర్పించిన చీరలు, కానుకలతో సమ్మక్క, సారలమ్మ దేవతలు

తెలంగాణ కుంభమేళా మన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర 2026 జనవరి 28 నుండి జనవరి 31వరకు అంగరంగ వైభవంగా జరగనున్నది. దేశంలోని కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని నిలువెత్తు బంగారాన్ని సమర్పించనున్నారు. జనవరి 28న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులును గద్దెల వద్దకు తీసుకురావడంతో జాతర ప్రారంభం కానుంది. జనవరి 29న చిలకలగుట్ట నుంచి సమ్మక్క దేవతను గద్దెల వద్దకు చేరుస్తారు. జనవరి 30న సమ్మక్క-సారక్క అమ్మవార్లకు ప్రజలు మొక్కులు సమర్పించుకుంటారు. జనవరి 31న దేవతల వన ప్రవేశంతో మహా జాతర ముగుస్తుంది. మేడారం సమ్మక్క సారక్క జాతర అనేది తెలంగాణ రాష్ట్రంలోని ఇప్పటి ములుగు జిల్లా ( పూర్వపు వరంగల్ జిల్లా ) తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర.ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రము నుండి 110 కిలోమీటర్ల దూరములో తాడ్వాయి మండలములో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన ఈ జాతర జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలను కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాందవులుగా, యావదాంధ్ర దేశములోనే గాక అఖిల భారత దేశములోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క-సారక్క. "దేశములోనే అతి పెద్ద గిరిజన జాతర"గా గణతికెక్కిన మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది .మన రాష్ట్రము నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్ది భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వము రాష్ట్ర పండుగగా ప్రకటించారు.ఎవరీ సమ్మక్క-సారక్కలు తెలుసుకుందామా... 12వ శతాబ్దములో నేటి జగిత్యాల జిల్లా(పూర్వపు కరీంనగర్ జిల్లా) జగిత్యాల ప్రాంతములోని 'పొలవాస' ను పాలించే గిరిజన దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్ద రాజు కిచ్చి వివాహము చేసారు. ఈ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు సంతానము కలిగారు. రాజ్య విస్తరణ కాంక్షతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు మేడారం పారిపోయి అజ్ఞాతవాసము గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే కోయరాజు "పగిడిద్దరాజు" కాకతీయుల సామంతునిగా ఉంటూ కరువు కాటక పరిస్థితుల కారణముగా కప్పము కట్టలేకపోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ గిరిజనులలో సార్వభౌమునికి వ్యతిరేకంగా విప్లవ భావాలు నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణముతో పగిడిద్ద రాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో సహా మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారం పై దండెత్తుతాడు.సాంప్రదాయ ఆయుధాలు ధరించి పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, నాగమ్మ, జంపన్న, గోవింద రాజులు వేర్వేరు ప్రాంతాల నుండి గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించి వీరోచితంగా పోరాటము చేస్తారు. కాని సుశిక్షితులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక మేడరాజు, పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవింద రాజులు యుద్ధములో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుండి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందినది.ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది, వీరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాప రుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుక గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యములోనే అదృశ్యమైనది. సమ్మక్కను వెదుక్కుంటూ వెళ్లిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు, కాని ఆ ప్రాంతములో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల భరిణె లభించింది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క



జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. జాతర విశేషాలు...జాతర మొదటి రోజున కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకువస్తారు. రెండవ రోజున చిలుకల గుట్టలో భరిణె రూపములో ఉన్న సమ్మక్కను గద్దెపై ప్రతిష్ఠిస్తారు. దేవతలు గద్దెలపై ప్రతిష్ఠించే సమయములో భక్తులు పూనకంతో ఊగి పోతారు. మూడవ రోజున అమ్మవార్లు ఇద్దరు గద్దెలపై కొలువు తీరుతారు. నాలుగవ రోజు సాయంత్రము ఆవాహన పలికి దేవతలను ఇద్దరినీ తిరిగి యద్ద స్థానానికి తరలిస్తారు. వంశ పారంపర్యముగా వస్తున్న గిరిజనులే పూజార్లు కావడం ఈ జాతర ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారము (బెల్లము) నైవేద్యముగా సమర్పించుకుంటారు. గిరిజన వాళ్ళె కాక అనేక మతాలకు చెందిన ప్రజలు ఈ ఉత్సవములో పాల్గొంటారు. సుమారు కోటిన్నరకు పైగా జనం పాల్గొనే మహా గొప్ప జాతర ఈ జాతర ఆసియా లోనే అతి పెద్ద జాతర.తెలంగాణా కుంభమేళా తెలంగాణాలో జరిగే అతిపెద్ద, విశిష్ట గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర, ఈ జాతర రెండు ఏండ్లకు ఒక సారి జరుగుతుంది, సుమారు 900 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ జాతరను 1940 వ సంవత్సరం వరకు చిలుకల గుట్టపై గిరిజనులు మాత్రమే జరుపుకునే వారు, కాని 1940 తర్వాత తెలంగాణాప్రజలంతా కలిసి జరుపుకుంటున్నారు. ఏటేట జనం పెరుగుతుండడంతో జాతరను కొండ కింద జరపడం ప్రారంభించారు, అమ్మవార్ల చిహ్నంగా గద్దెలు ఏర్పాటుచేయబడి ఉంటాయి, ఈ గద్దేలపైకి జాతర రోజు అమ్మవార్ల ప్రతిరూపాలుగా ఉన్న కుంకుమ భరిణేలను తీసుకు వస్తారు, పూర్తిగా గిరిజన సాంప్రదాయంలో జరిగే ఈ జాతరకు తెలంగాణా నుండే కాకుండా మధ్య ప్రదేశ్, చెత్తిస్ ఘడ్, మహారాష్ట్ర, ఒడిషా రాష్ట్రాలనుండి సుమారు కోటిన్నరకు పైగా భక్త జనం వచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారు.

## ఫార్మసీలో డాక్టరేట్ పురస్కారం అందుకున్న పెద్దపల్లి జిల్లావాసి



పెద్దపల్లి మండలంలోని సబ్బితం గ్రామానికి చెందిన పులిపాక శంకరయ్య ఫార్మసీ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. పం జాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుండి డాక్టర్ ఆశిష్ సుత్తీ, డాక్టర్ ఎం.రవికుమార్ పర్య వేక్షణలో అయన సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథం దెవలప్‌మెంట్, ఆప్టిమైజేషన్, క్యారెక్టరైజేషన్ ఆఫ్ నానో ఫార్ములేషన్స్ ఆఫ్ ఆల్పినియా మ్యూటికా అండ్ ట్రేడ్‌స్కాంటి యా స్పాథేసియా యాంటీ- డయాబెటిక్ యాక్టివిటీకి గానూ పురస్కారం లభిం చింది. ఈ నెల 9 న జరిగిన 12 వ స్నాతకోత్సవంలో డాక్టరే టును యూనివర్సిటీ ఛాన్స లర్ అశోక్ కుమార్ మిట్టల్ చేతుల మీదుగా శంకరయ్య అందుకున్నారు. పేద కుటుం బానికి చెందిన పులిపాక మధు నమ్మ- నర్సయ్య దంపతుల కుమారుడైన శంకరయ్య పదవ తరగతి వరకు పెద్దపల్లిలోని ఇండియన్ మిషన్ సెకండరీ పాఠశాల, ఇంటర్మీడియట్ పెద్దపల్లి ప్రభుత్వ కాలేజీ, త ర్వాత హైదరాబాదులోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ కళాశా లలో బిఫార్మసీ, వరంగ ల్ లోని వాగ్దేవి ఫార్మసీ కాలేజీలో ఎంఫార్మసీ పూర్తి చేశారు. ప్రస్తు తం హైదరాబాదులోని ప్రై వేటు కళాశాలలో అధ్యాపకుడి గా పని చేస్తున్నారు. శంకర య్యకు డాక్టరేట్ పురస్కారం లభించడం పట్ల మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతిని ధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మఠాలు సమస్త భక్తులకు మనోధర్యాన్ని,భక్తిని పెంపొందించే భక్తి భాండాగారాలు...

**బిచ్కుంద మఠాధిపతులు సోమయప్పకు వెంటనే క్షమాపణలు చెప్పాలి**

**అర్చక పురోహితులు జంగం మహేష్ స్వామి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సదాశివపేట/తెలుగు రాష్ట్రంలోనే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ,పలు రా(ష్టాల నుంచి లక్షలాది మంది భక్తులు విశ్వసించేటటువంటి బండాయప్ప మఠాధిపతి సోమయప్ప మహా స్వామీజీపై మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు అర్చక పురోహితులు జంగం మహేష్ స్వామి మండిపడ్డారు,హనుమంత సిండే మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసే సమయంలో సోమయ్యప్ప ఆశీర్వాదం పొందిన విషయం సైతం మర్చిపోయి అప్ప ని అనుచితమైన మాటలు అనడము సమంజసం కాదని సమస్త భక్తజనం మండిపడుతున్నారని జంగం మహేష్ స్వామి అన్నారు,మఠాలు సమస్త భక్తులకు మనోధర్యాన్ని , భక్తిని పెంపొందించే భక్తి భాండాగారాలు ఇలాంటి పుణ్యస్థలాలను మరో పేరుతో సంభోదించడం సబబు కాదు కనుక తక్షణమే ఆయన చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని అప్పగారికి క్షమాపణలు చెప్పాలని భక్తులు డిమాండ్ చేస్తున్నాట్లు అన్నారు.

# అరైవ్-అలైవ్ రోడ్డు భద్రతపై వ్యాస రచన పోటీలు

## విద్యార్థులే భవిష్యత్తు బాధ్యతాయుత పౌరులు ,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/రోడ్డు ప్రమాదాలను ఘననీయంగా తగ్గించి, ప్రజలకు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీసు, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఉద్యమమే "అరైవ్ అలైవ్ - 2026" అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు,అరైవ్ అలైవ్ - 2026 కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యత, ప్రమాదాల నివారణ వంటి అంశాలపై వ్యాసాలు రాశారని అన్నారు. వ్యాస రచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు,ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ విద్యార్థులే భవిష్యత్తు బాధ్యతాయుత పౌరులు అని, చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ విదిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించవాల్సిందిగా సూచించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపవరాదని, మద్యం మత్తులో ఏకాగ్రతను కోల్పోయి ప్రమాదాకు దారితీయవచ్చు అన్నారు,ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో, ముఖ్యంగా యువతలో రోడ్డు భద్రతపై బాధ్యతాభావం పెరుగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.



# మున్సిపల్ వార్డుల మహిళా రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తి.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో సజావుగా జరిగిన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి, జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల వార్డుల మహిళా రిజర్వేషన్లను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరారు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పాల్గొని, మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ, లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను ఎంపిక చేశారు. ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం సిపెక్ సర్వే జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నట్లు వివరించారు. ప్రక్రియను మొత్తం పకడ్బందీ వీడియోగ్రాఫ్ పర్యవేక్షణలో నిర్వహించామని వివరించారు. ఈ మహిళా రిజర్వేషన్ల ఖరారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 19 వ తేదీ నుంచి 23 వ తేదీలలో అయిదు రోజుల పాటు నిర్మల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. పోయిన సంవత్సరం నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందామని అన్నారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని నిర్మల్ ఉత్సవాల వేదిక ద్వారా ఆవిష్కరించామని, ఈ సంవత్సరం కూడా రెట్టించిన ఉత్సాహంతో అధికారులంతా సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఎన్టీఆర్ స్టేడియం సుందరీకరణ పనులు, తదితర ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని సూచించారు. హెల్మెట్ ధరించి, నిర్మల్ ఉత్సవాలకు హాజరయ్యే ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ రుసుము పూర్తిగా రాయితీ ఉంటుందని అన్నారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మల్ ఉత్సవాలకు ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానాలు అందించాలని అన్నారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డివో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆదిలాబాదు మున్సిపల్ 49 వార్డుల రిజర్వేషన్లను లాటరీ పద్ధతి ద్వారా నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జఎచీ రాజు, డి.ఎల్.పి.ఓ ఫణిందర్, మున్సిపల్, ఇతర అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు.

## సూర్యాపేట జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మృతి

సూర్యాపేట జాజిరెడ్డిగూడెం (మం) అర్వపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపు తప్పి రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. రోడ్డు ప్రమాదంలో తుంగతుర్తి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ కల్పన దుర్మరణం పాలయ్యారు. పాఠశాలలు పునఃప్రారంభం అయినందున నల్గొండ నుండి కారులో పాఠశాలలకు ఉపాధ్యాయులు వెళ్తున్నారు. మొత్తం ఐదుగురు ఉపాధ్యాయుల్లో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు వున్నారు. ఘటనలో మరో ఇద్దరు ప్రధానోపాధ్యాయులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని 108 అంబులెన్సులో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## కేస్లాపూర్ నాగోబా జాతర ఏర్పాట్లపై మీడియా సమావేశం మహా పూజలు, నాగోబా దర్బార్ వివరాల వెల్లడి



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కేస్లాపూర్ నాగోబా జాతర మ త్సవాల నిర్వహణకు సంబంధించి శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మేస్రం వంశీయులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగోబా ఆలయ పీఠాధిపతి మేస్రం వెంకట్రావు పటేల్ మాట్లాడుతూ, జాతరలో భాగంగా నిర్వహించనున్న మహా పూజలు, సాంప్రదాయ కార్యక్రమాలు, నాగోబా దర్బార్‌కు సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించారు. జాతర ప్రారంభం సందర్భంగా సంప్రదాయబద్ధంగా అభిషేకాలు, పవిత్ర గంగాజలంతో మహా పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నాగోబా దర్బార్ కార్యక్రమం ద్వారా గిరిజనుల సమస్యలను చర్చించి పరిష్కార దిశగా ప్రభుత్వానికి వినతులు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.మేస్రం వంశీయుల ఆచార సంప్రదాయాల ప్రకారం జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రవాణా, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కేస్లాపూర్ నాగోబా జాతరను విజయవంతం చేయడంలో మీడియా ప్రతినిధులు, భక్తులు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సహకరించాలని మేస్రం వంశీయులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం నాగోబా జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ మీడియా సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్,మేస్రం వంశీయులు చిన్ను పటేల్, కోసు, ఆనందరావు, దేవా రావు, శేఖర్, తుకారం, సంతోష్ (కేస్లాపూర్ సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఎస్ఎఫ్-2026కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

### విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలించిన విద్యాశాఖ డైరెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** రామచంద్రపురం/రాష్ట్రం, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్-2026 నిర్వహణకు అన్ని విధాల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ సంబంధిత అధికారులకు సూచించారు,ఈనెల 19 నుంచి రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్-2026 ఏర్పాట్లను శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు,ఈ సందర్భంగా గాడియం స్కూల్ ప్రాంగణమంతా కలియతిరిగి సైన్స్ ఫెయిర్‌కు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు.ప్రధానంగా ఎంట్రెన్స్, ఎగ్జిట్ మార్గాలు, సూచిక బోర్డుల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా చర్యలు, వసతి సౌకర్యాలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు,సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు,ఉపాధ్యాయులు,అతిథులకు అవసరమైన వసతి, భోజనం, రవాణా ఏర్పాట్లపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు కీలక సూచనలు చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సౌత్ ఇండియా నలుమూలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, అతిథులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలన్నారు. ఎగ్జిబిట్లను ప్రదర్శించేందుకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని స్పష్టం చేశారు,సైన్స్ ఫెయిర్‌ను తిలకించేందుకు వచ్చే సందర్శకులకు కూడా సులభంగా చేరుకునేలా, స్పష్టమైన సూచికలు, భద్రతా చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సభ్యులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు,సైన్స్ ఫెయిర్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన వసతి, భోజనం,రవాణా,భద్రత, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్,తాగునీరు తదితర విభాగాల కమిటీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు,ఆరు రాష్ట్రాల నుంచి పాల్గొన నున్న విద్యార్థులు ఆనందంగా, ఉల్లాసంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు,ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్,జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, నోడల్ అధికారి లింబాజీ,మీడియా కమిటీ కన్వీనర్ ఎండి జాకీర్ హుస్సేన్ మండల విద్యాశాఖ అధికారులు,నాగేశ్వర్ నాయక్,రాములు,విద్యాసాగర్,విజయకుమార్, వెంకట్ నర్సిములు, అనురాధ వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లోకి బొడిశెట్టిపల్లి సర్పంచ్...



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** శనివారం నాడు మునిపల్లి మండలం బొడిశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ పొట్టి గారి మల్లేశ్వరి సంగన్న పలువురు వార్డు మెంబర్లు కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన 150 మంది నాయకులు కార్యకర్తలతో మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది,ఈ సందర్భంగా హరీష్ రావు,క్రాంతి కిరణ్, పైతర సాయికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరుతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలుపరచకుండా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రజలు కేసీఆర్ పాలన రావాలని ఎదురుచూస్తున్నారని వారన్నారు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు గ్రామ అభివృద్ధికి తోడ్పడి ప్రజలతో మమేకమై ప్రజల విశ్వాసాన్ని చురుగొనాలని ఈ సందర్భంగా వారన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్,మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్,లింగంపల్లి సర్పంచ్ ఇర్ఫాన్ పటేల్,మైనార్టీ నాయకులు కుత్బుద్దిన్,బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి పాండు,హనుమంతు,జయరాజ్,ఐదలాపురం విట్టల్,గ్రామ పార్టీ అధ్యక్షులు దత్తు ముదిరాజ్,లింగంపల్లి అప్సర్,నాయకులు,కంకోల్ ఆనంద్,పొట్టి గారి వీరన్న,మాజీ ఉపసర్పంచ్ రాజు యువకులు,తదితరులు పాల్గొన్నారు



# మృత్యు ఘాతుకంగా మారిన 161 జాతీయ రహదారి





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 17 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** అల్లాదుర్గం మండలం ముస్లాపూర్, గ్రామ పరిధిలోని 161, జాతీయ రహదారిపై శనివారం అంటే ఈరోజు తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదం, తీవ్ర విషాదాన్ని మిగిల్చింది, అతివేగం,నిర్లక్ష్య డ్రైవింగ్ తో, దూసుకెళ్లిన కారు, అదుపుతప్పి రోడ్డు కిందికి బోల్తా పడడంతో, కారులో ప్రయాణిస్తున్న యువకుడు, అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు, నారాయణఖేడ్ నుంచి హైదరాబాద్ వైపు అతి వేగంగా వెళుతున్న కారు, ప్రమాదానికి గురై పూర్తిగా ధ్వంసం అయింది, ప్రమాద తీవ్రతను బట్టి చూస్తే, సంఘటన స్థలమే మృత్యుస్థానంగా మారింది, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు, సమాచారం అందుకున్న అల్లాదుర్గం పోలీసులు, హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకొని, పరిశీలించారు, ఎస్,ఐ, గాలయ్య,వివరాలు సేకరించారు, మృతుడిని గుడిపల్లి శ్రీధర్ రెడ్డి,( 30)గా గుర్తించారు, ఆయన హస్నాపూర్ గ్రామం,పిట్లం మండలం,కామారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తిగా నిర్ధారించారు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం, జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి, ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై గాలయ్య, తెలియజేశారు

# వంజరి సమాజం మేల్కొనాలి..

## రాజకీయ శక్తిగా ఎదగాలి: సామాజిక కార్యకర్త కాలేరు వెంకట్ రమణ వంజరి పిలుపు

## రిజర్వేషన్ తొలగింపు – చారిత్రక అన్యాయం

## రాజకీయమే అసలైన తాళం చెవి , అసలైన శక్తి – చట్టసభలే మన లక్ష్యం

## మనం కేవలం ఓటర్లుగానే మిగిలిపోకూడదు – చట్టాలు చేసే స్థాయికి ఎదగాలి



**జనవరి 17 హైదరాబాద్ (ప్రజాబలం ప్రతినిధి)** వంజరి సమాజం అభివృద్ధి చెందాలంటే కేవలం ఆర్థికంగానే కాకుండా, రాజకీయంగా మరియు విద్యాపరంగా అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త కాలేరు వెంకట్ రమణ వంజరి అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ఐక్యత ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన వంజరి కుల బాంధవులను ఉద్దేశించి మాట్లాడుతూ , మనకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించాలంటే రాజకీయ అధికారం ఒక్కటే మార్గమని పిలుపునిచ్చారు. వంజరి సమాజానికి జరిగిన చారిత్రక అన్యాయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వంజరి సామాజిక వర్గాన్ని నిజమైన సంచార మరియు వెనుకబడిన జాతిగా గుర్తించి, అప్పటి ప్రభుత్వం 30/06/1977న జీ.ఓ. నంబర్ 245 ద్వారా ఎస్టీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించింది. కానీ దురదృష్టవశాత్తూ, ఎలాంటి బలమైన కారణం లేకుండానే 23/02/1979న జీ.ఓ. నంబర్ 44 ద్వారా ఆ రిజర్వేషన్లను తొలగించి, వంజరి కులాన్ని బీసీ–డి (క్రమసంఖ్య 32) లోకి మార్చారు. ఈ మార్పు వల్ల గత నాలుగు దశాబ్దాలుగా వంజరి సమాజం తీవ్రంగా నష్టపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ మెజారిటీ ప్రజలు కూలి పనులు చేసుకుంటూ, బీడీలు చుడుతూ, వాచ్‌మెన్‌లుగా పనిచేస్తూ దీనస్థితిలో బతుకుతున్నారని, తమ పిల్లలను సరిగ్గా చదివించుకోలేని పరిస్థితిలో ఉన్నారని వివరించారు. విద్య అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది సమాజాన్ని నడిపించే జ్ఞానమని వెంకట్ రమణ పేర్కొన్నారు. మన బిడ్డలు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులుగా ఎదగాలి. నిష్ణాతులైన లాయర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు మరియు పారిశ్రామికవేత్తలు మన సమాజం నుండి రావాలి. ముఖ్యంగా చట్టాలపై పట్టు ఉన్న లాయర్లు మన సమాజానికి రక్షణ కవచంలా ఉంటారని తెలిపారు. రాజకీయమే అసలైన తాళం చెవి అని పేర్కొంటూ, రాజకీయంగా బలంగా లేని ఏ సమాజం పూర్తిస్థాయి అభివృద్ధికి నోచుకోదని ఆయన స్పష్టం చేశారు. మనం కేవలం ఓటర్లుగానే మిగిలిపోకూడదు.. చట్టాలు చేసే స్థాయికి ఎదగాలి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ వంటి పదవులను చేపట్టి, మన గొంతుకను అసెంబ్లీ మరియు పార్లమెంట్లో వినిపించాలి. పరిపాలనలో మన భాగస్వామ్యం ఉన్నప్పుడే మన వర్గానికి దక్కాల్సిన ఫలాలు అందుతాయి. రాజకీయ పార్టీలు మనల్ని కేవలం ఓటు బ్యాంకులా చూడకూడదంటే, మనం ఒక బలమైన శక్తిగా సంఘటితం కావాలని ఆయన ఉద్ఘాటించారు. మన రిజర్వేషన్లు మనం తిరిగి సాధించుకోవాలన్నా, సామాజికంగా గౌరవం దక్కాలన్నా భేదాభిప్రాయాలను పక్కన పెట్టి ఐక్యంగా ఉండాలని కోరారు. రాబోయే తరాలకు సుస్థిరమైన పునాది వేయడానికి ప్రతి వంజరి బిడ్డ నడుం బిగించాలని కాలేరు వెంకట్ రమణ పిలుపునిచ్చారు.

# రిజర్వేషన్ అనుకూలించేనా

## లెక్కలు వేస్తున్న ఆశావాహులు

## పోటీకి పార్టీలు సన్నద్ధం




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 17 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ -జోగిపేట మున్సిపాలిటీలో రాజకీయ టెన్షన్ మొదలైంది, మున్సిపల్ ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో, రాజకీయ నాయకులు సహా సర్వత్ర రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొన్నది, అందోల్ -జోగిపేట మున్సిపాలిటీలో, మొత్తం 25,542 జనాభాకు గాను 16,450 ఓటర్లు ఉన్నారు, వీరిలో మహిళలు,8,564 కాగా పురుషులు,7,886 మంది, అందోల్,పట్టణంలో 5, వార్డులు ఉండగా, జోగిపేట,పట్టణంలో,15 వార్డులు కలిపి మొత్తం, 20 వార్డులు ఉన్నాయి,20 వార్డుల్లో,10 వార్డులు వివిధ వర్గాలకు రిజర్వ్ చేశారు,10 అన్ రిజర్వ్ గా ఉండనున్నాయి, రిజర్వ్ అయిన వాటిలో 1, ఎస్టీలకు, 1, ఎస్సీ, మహిళ 2, ఎస్సీ జనరల్, కు కేటాయించారు, 3, బీసీ మహిళకు, 3, బీసీ జనరల్ రిజర్వ్ చేశారు, ఇంకా 6 మహిళా జనరల్,4, జనరల్ కు కేటాయించారు, గత ఎన్నికల్లో ఇవే రిజర్వేషన్లు ఉండగా, ఈసారి రొటేషన్ పద్ధతిలో వార్డు రిజర్వేషన్లు మారుతాయా, లేక యధావిధా,? లెక్కల్లో ఆశావాహులు, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల సమయంలో, చట్ట సవరణ చేసి, రిజర్వేషన్ల రొటేషన్,మార్చిన సంగతి తెలిసిందే, అలాగే గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన మున్సిపల్ చట్టం,2019,ని సవరిస్తారని ఊహాగానాలు వెలువడుతున్నాయి, ఈ నేపథ్యంలో ఆశావాహులు లెక్కలు వేసుకుంటున్నారు,

# పట్లూర్, వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి నీళ్లు పట్టిస్తున్న గ్రామ సర్పంచ్ పరుశురాం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 17** వికారాబాద్ జిల్లా; మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో మినీ వాటర్ ట్యాంక్స్ పరిశుభ్రం చేసి చిన్నచిన్న మైనర్ రిపేరింగ్ చేసి శుభ్రంగా నీళ్లు పట్టిస్తున్న గ్రామ సర్పంచ్ పరుశురాం, ప్రజల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి మోటర్లు బాగు చేయించడం నీళ్లు వస్తున్నాయా లేవా అని తెలుసుకోవడం పరిసరాలు పరిశుభ్రంగా చేయించడం మోరీలు కాలువలు బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేయించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు, గ్రామకంఠంలో అవసరమైన స్థలంలో కొత్త మోటర్ పంపులు వీధిలైట్లు వేయించడం జరుగుతుందని తెలిపారు త్వరలో స్థానిక సంస్థలతో సమావేశమై ఎక్కడెక్కడ ప్రాబ్లం ఉందో తెలుసుకొని ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కారమయ్యే దిశగా అన్ని డిపార్ట్మెంట్ల వారి నుండి తెలుసుకోని స్థానికంగా కావలసిన ప్రతి అవసరా లు ప్రజలకు అందుబాటులో ఉండి అందించేందుకు కృషి చేస్తానని పట్లూర్ గ్రామ సర్పంచ్ పరశురాం , ఉప సర్పంచ్ అఖిల్, వార్డు నెంబర్ తుమ్మల మల్లమ్మ సంగన్న , పాల్గొన్నట్టుతెలిపారు

## అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయం పరిశీలించిన ఎస్పీ

మదనపల్లి అన్నమయ్యా జిల్లా మదనపల్లి లోని ఎస్పీ ప్రధాన కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి శనివారం ఉదయం పరిశీలించారు. మొదట రాయచోటి నుంచి మదనపల్లెకు వచ్చిన ఎస్పీ, స్థానిక డిఎస్పీ మహీంద్ర తో కలసి అన్నమయ్య జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయాన్ని పరిశీలించారు. నూతన ఎస్పీ కార్యాలయంలో జరుగుతున్న భవన నిర్మాణ పనులను, పెరేడ్ గ్రౌండ్ ను పర్యవేక్షించారు. సబ్ డివిజన్ లోని అన్ని సర్కిల్ కార్యాలయాల సీఐలు, స్థానిక ఎస్ఐ లు, స్పెషల్ బ్రాంచ్, ఇంటలిజెన్స్ అధికారులు ఎస్పీ వెంట పాల్గొన్నారు

# పట్లూర్, జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో,నేడే వాలీబాల్ టోర్నమెంట్, స్పాన్సర్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 17 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా; మర్పల్లి మండలం పట్లూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో వాలీబాల్ టోర్నమెంట్ స్పాన్సర్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్ కె ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టరేట్ అవార్డు గ్రహీత సనా గారి కొండల్ రెడ్డి, తెలిపారు వాలీబాల్ ఎంట్రీ ఫీజు 300 రూపాయలు మొదటి బహుమతి 30000 వేలు నగదు ఒక కప్పు రెండో బహుమతి 15000 నగదు ఒక కప్పు మూడవ బహుమతి 5000 నగదు ఒక కప్పు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు క్రీడలపై ఆసక్తి ఉన్నవారు ఉదయం 8 గంటలకు ఆట పోటీలు నిర్వహించడం జరుగుతుంది. కావున మండల స్థాయిలో ఉన్న వాలీబాల్ టీమ్స్,ప్రతి ఒక్కరు కూడా ఆటల్లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా** లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బొప్పు తిరుపతి అనే 44 సంవత్సరాల వ్యక్తి పంటకు కొట్టే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు తన భార్య లక్ష్మి కి గత పది సంవత్సరాల నుండి మానసిక పరిస్థితి బాగుండడం లేదు ఆసుపత్రులు గురించి వైద్యులు ఇచ్చిన మందులు వాడిన మానసిక పరిస్థితి కుదుటపడకపోవడంతో మృతుడు తీవ్ర మనోవేదనకు గురై మద్యానికి బానిస అయ్యాడు ఈనెల 15న సంక్రాంతి పండగ ఉండగా చుట్టుపక్కల అందరూ సంతోషంగా కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకుంటుండగా తన కుటుంబం మాత్రం ఇలా ఉందని మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని కుమారుడు విష్ణు ఫిర్యాదు మేరకు కేసు లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

# లాటరీ ద్వారా రిజర్వేషన్లు ఖరారుకలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి -17:** జిల్లా లోని మున్సిపల్ ఎన్నికలకు మహిళా రిజర్వేషన్లను లాటరీ ద్వారా ఖరారు చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి. త్వరలో జరుగబోయే ఎల్లంపేట్,మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికలకు గాను రిజర్వేషన్లను ఖరారు చేసి ప్రకటించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం ఉదయం 11 శీగ లకు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి , డిఆర్ఓ హరిప్రియలతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సమావేశమయ్యారు. ఎల్లంపేట్ 24 వార్డ్ లు, మూడుచింతలపల్లి 24 వార్డ్ లు, అలియాబాద్ 20 వార్డ్లకు గాను ఎా, ఎాజ, దీజ, ఔశీఎవఅ రిజర్వేషన్లను ప్రణాళికా శాఖ ఆమోదించిన సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయ్మెంట్, పొలిటికల్ మరియు కాస్ట్ (SEEEPC) సర్వే, 2024 ననుసరించి లాటరీ పద్ధతిన రిజర్వేషన్ల వివరాలను కలెక్టర్ ప్రకటించారు మరియు ఇందుకు సంబంధిశీచిన గజిట్ ని విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, ఎల్లంపేట్, మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నా భారత్-నా ఓటు

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 17 :** ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ - నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని,ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు,ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని,బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతర శాఖల సమన్వయంతో,కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని,ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం.,వి.వి.ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్,ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు,ఛానళ్ళు, ర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలని అన్నారు.

# మండల కేంద్రాలలో టార్చర్ ర్యాలీ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి17(ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, గ్రామీణ క్రీడలను పెంపొందించడానికి, సీఎం కప్ ద్వారా, మండల కేంద్రాలలో, టార్చర్ ర్యాలీ సందర్భంగా, మండల కేంద్రమైన టేక్మాల్ చౌరస్తా నుండి, జిల్లా పరిషత్, మైదానం వరకు, పెద్ద ఎత్తున టార్చి ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ తులసీరామ్, ఎంపీడీవో రియాజుద్దీన్, ఎంఈఓ సుజాత, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ శంకరయ్య, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, నిమ్మ రమేష్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బత్తుల వీరప్ప, మెదక్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్ ప్రెసిడెంట్, షేక్ మజార్, బిఆర్ఎస్ నాయకులు నాయి కోటి భాస్కర్, సర్పంచులు సక్రు నాయక్, రంగలాల్, టౌన్ ప్రెసిడెంట్ బత్తుల కిషోర్, జోగిపేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,రాజేష్ గౌడ్, సంగమేష్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి, మహేష్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ నాయకోటి సుభాష్, మాజీ సర్పంచ్ ఆకురుపల్లి పాపయ్య, యువజన సంఘాల ప్రతినిధులు, మరియు గ్రామ పంచాయతీ వార్డు



మెంబర్లు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు, జర్నలిస్టులు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం విజయవంతం చేశారు....

# కొత్లాపూర్, లో యూత్ ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్,



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 17 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం కొత్లాపూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో భారీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని నవ యువజన యువకులు తెలిపారు యువకులందరూ ఐక్యమత్యంతో కలిసిమెలిసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు టోర్నమెంట్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు చక్కటి మధ్యాహ్న భోజనము ఏర్పాటు చేసి ఎంతో సంతోషంగా ఉల్లాసంగా క్రీడల్లో యువకులు పాల్గొన్నారు అని గ్రామ గ్రామ పెద్దలు తెలిపారు

# రాజన్న గోశాలలోని గోవులకు వైద్య పరీక్షలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన తిప్పాపురం గోశాలలో ఉన్న గోవులకు శనివారం రోజున వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందిశ్రీ రాజరాజేశ్వర స్వామికి సంబంధించిన కోడెలకు కరీంనగర్ నుండి వచ్చిన విఏఎస్, ఏడి, డిఎల్, ల్యాబ్ వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోశాలలోని గోవుల నుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపడం జరిగింది. ఈ



కార్యక్రమాన్ని రాజన్న ఆలయ ఈవో రమాదేవి స్వయంగా గోశాలకు వెళ్లి పరిశీలించారు. గోవుల ఆరోగ్య సంరక్షణపై తగిన సూచనలు ఇచ్చారు.

# మాఘ అమావాస్య జాతర, మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించినరాజన్నఆలయ ఈవో.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడకు దత్తత దేవాలయమైన శ్రీ సీతారాముల స్వామి వారి దేవస్థానం కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామంలో గల ఆలయంలో 18/01/2026(ఆదివారం) రోజున జరగనున్న మాఘ అమావాస్య జాతరకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయుచున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పట్లపై రాజన్న ఆలయ ఈవో రమాదేవి సమీక్ష సమావేశం నిర్వహించారు. అదేవిధంగా సమ్మ క్కసారలమ్మ జాతర ప్రారంభం మరియు రాబోయే వేములవాడలోని రాజన్న ఆలయంలోని మహాశివరాత్రి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకొని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సమగ్ర సౌకర్యాలు కల్పించాలని ఆలయ ఈవో రమాదేవి ఆలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిల్లు, త్రాగునీటి ఏర్పాటు, క్యూలైన్స్ నిర్వహణ, వాహనాల పార్కింగ్ సదుపాయాలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈవో సూచించారు.

# మంథని మున్సిపాలిటీపై ఎగరనున్న బీసీల జెండా

**-మంథని మున్సిపల్ పీఠం బీసీ జనరల్ కు కేటాయింపు**

**-13 వార్డులకు వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు**

మంథని మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్ కు కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో మంథని మున్సిపాలిటీ పై బీసీల జెండా ఎగరనుంది. ఈసారి ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. మంథని మున్సిపల్ పరిధిలో 13 వార్డులకు గాను వార్డుల వారిగా రిజర్వేషన్లను సైతం ప్రభుత్వం అధికారికంగా ఖరారు చేసింది. మంథని మున్సిపాలిటీలోని ఒకటో వార్డు ఎస్టి కి కేటాయించగా, రెండో వార్డు ఎస్సీ జనరల్,మూడో వార్డు జనరల్, నాలుగో వార్డ్ ఎస్సీ మహిళ, ఐదో వార్డు జనరల్, ఆరో వార్డు జనరల్ మహిళ, ఏడో వార్డు జనరల్ మహిళగా, ఎనిమిదో వార్డు జనరల్ మహిళగా,తొమ్మిదో వార్డు జనరల్ మహిళ కు కేటాయించగా పదో వార్డు బీసీ జనరల్, పదకొండవ వార్డు బీసీ జనరల్, పన్నెండవ వార్డు బిసి మహిళ,పదమూడవ వార్డ్ జనరల్ గా రిజర్వేషన్లను నిర్ధారించారు.మంథని మేజర్ గ్రామపంచాయతీ 2ఆగస్టు 2018 నుండి మున్సిపాలిటీగా ఆవిర్భవించిన తర్వాత జరిగిన తొలి మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ మహిళకు మున్సిపల్ చైర్మన్ పదవి కేటాయించగా బీసీ మహిళ చైర్మన్ పదవిని దక్కించుకుంది. ఆ తర్వాత జరుగుతున్న రెండో ఎన్నికల్లో చైర్మన్ పదవి బీసీ జనరల్ కు దక్కడంతో బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆశావహులు వార్డుల వారిగా పోటీ చేసేందుకు పార్టీ టికెట్లు పొందేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు రిజర్వేషన్లను ప్రకటించిన క్షణం నుంచి కుల పెద్ద మనుషులకు, వార్డులో పలుకుబడి ఉన్న వ్యక్తులకు ఫోన్లు చేసి నేను పోటీలో ఉంటున్నాను ఆశీర్వదించండి అంటూ పలకరిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు.

## సుమారు 150 మందితో కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకున్న బోనాల శివ.

## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్.

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ పట్టణ బిజెపి పార్టీకి ఎన్నికల ముందు భారీ షాక్ తగిలింది. వేములవాడ పట్టణ బిజెపి నాయకుడు బోనాల శివ బిజెపి పార్టీకి రాజీనామా చేసి సుమారు 150 మంది అనుచరులతో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ



కండువాగప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోనాల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. రానున్న వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో ఏ బాధ్యత అప్పజెప్పిన తూచా తప్పకుండా పాటిస్తానని, కాంగ్రెస్ పార్టీని అన్ని విధాల అభివృద్ధికి సహకరిస్తానని ఆయన తెలిపారు.

# వేములవాడ డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కోటి 30 లక్షల మంజూరు.

## ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ డివిజన్ సంఘం నాయకులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ డివిజన్ కేంద్రంలో భారతరత్న ఆధునిక భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి గాను ఒక కోటి 30 లక్షల రూపాయలు మంజూరు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు అంబేద్కర్ సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్లు పంచుతూ, పటాసులు కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, అతి తక్కువ సమయంలోనే నిధులు మంజూరు చేయించి అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లేలా ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేములవాడ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో ముస్లిం షాది ఖానా నిర్మాణ పనులకు భూమి పూజ.







**వేముల వాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణ ముస్లిం సోదరుల దశాబ్దలకల నెరవేర బోతుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ కలిసి వేములవాడ సెకండ్ బైపాస్ ఉర్దూ మీడియం పాఠశాల సమీపంలో పట్టణంలోని షాది ఖానా నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న షాదిఖాన నిర్మాణానికి 80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఒకవేళ ఈ నిధులు సరిపోకపోతే అదనపు నిధులు మంజూరు చేసే బాధ్యత తన దేనని ఆయన హామీ ఇచ్చారు. గత పాలకులు కేవలం ప్రొసీడింగ్స్ ఇచ్చి పనులు చేయకుండా కాలయాపన చేశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాల కాలంలోనే వేములవాడ నియోజకవర్గం అభివృద్ధికి సుమారు 1000 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చామని, ఇది చరిత్రత్మకమని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న అని తెలిపారు. ఇందులో భాగంగా దళితుల కోసం ఒక కోటి 30 లక్షల రూపాయలతో అంబేద్కర్ భవన్, బీసీల కోసం ఒక కోటి 30 లక్షల రూపాయలతో బీసీ భవన్, గిరిజనుల కోసం ఎస్టి భవనాలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొడ్డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అహ్మద్ పాషా, ముస్లిం కమిటీ కోశాధికారి ముసాయిద్, కాంగ్రెస్ నాయకులు పీర్ మహ్మద్, అబ్దుల్ రజాక్, షేక్ సాబీర్, బబూన్, మహమ్మద్ వలి, సయ్యద్ సాబీర్, ఇఫ్తా కార్ హుస్సేన్, షేక్ ఇంతియాజ్, సోహెల్ ఖాన్, మజీద్ అధ్యక్షులు నవాబ్ ఖాన్, షేక్ ఇమామ్, సర్వర్ పాషా, బషీర్, అబ్దుల్ కరీం, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# వీటి ఏడిఏ పనుల్లో వేగం పెంచాలి.

## శివరాత్రి జాతరలోగా పనులు పూర్తి చేయాలి.

## కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి చౌరస్తా మార్గంలో రోడ్డు.

## తిప్పాపూర్ నుంచి ఆలయం వరకు రోడ్డు విస్తరణ.

## గుడి చెరువు సుందరీ కరణ.

## నాంపల్లి గుట్ట వద్ద సుందరీకరణ పనుల పరిశీలన.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వీటి ఏడిఏ పనుల్లో వేగం పెంచాలని, మహాశివరాత్రి జాతరలోగా పనులు పూర్తి చేయాలని అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. వీటి ఏ డి ఏ ఆధ్వర్యంలో వేములవాడలో చేపట్టిన పనులను ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ శనివారం నాడు పరిశీలించారు. ముందుగా వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి చౌరస్తా మార్గంలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులపై ఇన్చార్జి కలెక్టర్ ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించగా శనివారం రోజున క్షేత్రస్థాయిలో రోడ్డుపన్నులను ఇన్చార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంతోపాటుగా మురుగు కాల్వల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం పనులు శివరాత్రి జాతర లోగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత పాటిస్తూ, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ ప్రధాన రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలి. వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలని ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మూల వాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతుండగా, ఇన్చార్జి కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు వెంట క్షేత్రస్థాయిలో కాలినడకన వెళ్లి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విస్తరణ పనులు, అభివృద్ధి పనులపై ప్రతి రెండు రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. శివరాత్రి జాతరలోగా మెజార్టీ పనులు పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గుడి చెరువు బండు పార్క్ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువును ఆల్లాదకరంగా తీర్చిదిద్దాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. ఆలయ గుడి చెరువు వద్ద టూరిజం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ఇన్చార్జి కలెక్టర్ పరిశీలించారు. చెరువు ప్రవేశ ద్వారం నుంచి మొదలు చివరి వరకు ఏర్పాటు చేసిన విగ్రహాలు, విద్యుత్ దీపాలు, మొక్కలు, ఫౌంటెన్ అన్నిటిని కాలినడకన తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పనికి సంబంధించిన మ్యాపులు పరిశీలించి, క్షేత్రస్థాయిలో చేసిన పనులను చూసి అధికారులకు పలు సూచనలు చేశారు. తుది దశ పనులను వేగంగా పూర్తి చేసి పట్టణ ప్రజలకు, రాజన్న భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నాంపల్లి గుట్టపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం. వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గుట్ట పై త్వరలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ తెలిపారు. నాంపల్లి గుట్టపై ప్రసాదం కౌంటర్ సమీపంలో పనులు కొనసాగుతుండగా ఇన్చార్జి కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి పరిశీలించి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఆహ్లాదం పంచేందుకు పనులు, అలాగే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానాన్ని ఇతర పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ర్యాంపు ఏర్పాటు చేయాలని హాల్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, పబ్లిక్ హెల్త్ డి ఈ వరుణ్, వేములవాడ అర్బన్ తాసిల్దార్ విజయ్ ప్రకాష్ రావు, డిపిఓ అన్సర్, ఆర్ అండ్ బి ఈ ఈ నరసింహ చారి, డి ఈ శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల రక్షణ, భద్రతే లక్ష్యం

### శక్తి బృందాలతో క్షేత్ర స్థాయి పర్యవేక్షణ ,జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

గుంటూరు మహిళలు, చిన్నారుల రక్షణ మరియు భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో గుంటూరు జిల్లా వ్యాప్తంగా శక్తి బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రత్యేక డ్రైవ్లు నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

గడచిన మూడు నెలల కాలంలో స్కూళ్లు, కాలేజీలు, ఇతర ప్రదేశాల్లో సుమారు 99 అవగాహన కార్యక్రమాల ద్వారా సుమారు 2000 మందికి అవగాహన కల్పించామని అన్నారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా మొత్తం 08 శక్తి బృందాలు ఏర్పాటు చేసాం. ప్రతి పోలీస్ సబ్ డివిజన్కు ఒక్క శక్తి బృందం చొప్పున, అలాగే గుంటూరు నగర పరిధిలో ప్రత్యేకంగా 02 శక్తి బృందాలు నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తున్నాయి. ప్రతి శక్తి బృందంలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఇంచార్జీగా, ఐదుగురు అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ మరియు హోమ్ గార్డు సభ్యులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) పర్యవేక్షణలో, జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నుండి శక్తి బృందాల క్షేత్రస్థాయి పర్యటనలు, తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు.

స్కూళ్లు, కాలేజీలు, పని ప్రదేశాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో మహిళలు మరియు చిన్నారుల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపులు, ఆకతాయిల దుర్వ్యవహారం వంటి నేరాలను అరికట్టడంతో పాటు, శక్తి యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణ స్పందన, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ మరియు మహిళా సాధికారత దిశగా శక్తి బృందాలు నిరంతరం కృషి చేస్తున్నాయని వెల్లడించారు.

## స్వేచ్ఛగా ఆనందోత్సాహాలతో సంక్రాంతి వేడుకలు

అమలాపురం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీ వి ఎన్ మాధవ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వచ్చారు.ఈ సంద ర్భంగా వారు మీడియాతో మాట్లా డారు.గోదావరి జిల్లాల్లో ప్రజలు సంక్రాంతి పండుగను స్వేచ్ఛగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నా రని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.దేశ విదేశాల నుండి వచ్చి మరీ ఉమ్మడి కుటుంబాలతో పండుగను జరుపు కోవడం గోదావరి జిల్లాలకే సాధ్య మని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. జగ్గన్న తోట ప్రభల ఉత్సవానికి రాష్ట్ర పండుగ హోదా ఇవ్వడంతో లక్షలాది మంది వచ్చి ఏకాదశ రుద్రులను దర్శించుకున్నారని మంత్రి సుభాష్ సంతోషం వ్యక్తం చేశారు.ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఐక్యతకు కోనసీమ ప్రజలు ప్రతీక అని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఉత్సా హంగా పండుగను జరుపుకున్నా రని తెలిపారు.గత ప్రభుత్వం రాజకీయ కోణాల్లో చూసి కులాల మధ్య చిచ్చు పెడితే...ఇపుడు ఐక్య తతో సంక్రాంతి పండుగను చేసు కుని అందరూ కలిసి ఉంటామని ప్రజలు నిరూపించారని ఎంపీ సానా సతీష్ బాబు అన్నారు.కోనసీమ పవిత్ర పుణ్యక్షేత్రం అని ఈ ప్రాంతం దేశ ప్రజల దృష్టిని ఆకర్షిస్తోందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు.జగ్గన్న తోట ప్రభల తీర్థం కు రాష్ట్ర పండుగ హోదా ఇవ్వడంతో దీనికి మరింత ప్రాశస్త్యం లభిస్తుందని మాధవ్ సంతోషం వ్యక్తం చేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com